RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.


9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 55 బుధవారం 08 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## ఫిజిక్స్‌లో ముగ్గురు శాస్త్రవేత్తలను వరించిన నోబెల్

- జాన్ క్లార్క్, మైఖేల్ డివోరెట్, జాన్ మార్టినిస్‌లకు సంయుక్తంగా అవార్డు
- 2025 సంవత్సరానికి భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రకటన
- ముగ్గురు అమెరికా శాస్త్రవేత్తలను వరించిన ప్రతిష్ఠాత్మక పురస్కారం
- కంటికి కనిపించే సర్క్యూట్‌లో క్వాంటం ప్రభావాల గుర్తింపు
- క్వాంటం టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్‌పై కీలక పరిశోధన
- క్వాంటం కంప్యూటర్ల అభివృద్ధిలో ఈ ఆవిష్కరణ ఓ మైలురాయి




2 లో..

## పాకిస్థాన్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై మళ్లీ బాంబు దాడి

- సింధ్ ప్రావిన్స్‌లో రైల్వే ట్రాక్‌పై పేలుడు, ఏడుగురికి గాయాలు
- క్వెట్టా వెళుతుండగా షికార్‌పూర్ జిల్లాలో ఘటన
- గాయపడిన ఏడుగురిలో నలుగురిని కంబైన్డ్ మిలిటరీ ఆసుపత్రికి, మిగిలిన ముగ్గురిని షికార్‌పూర్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించిన అధికారులు
- గతంలోనూ ఇదే రైలుపై పలుమార్లు దాడులు జరిగిన వైనం



2 లో..

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అధికారి సమావేశం




2 లో

- హాజరైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ, మజ్లిస్ సహా వివిధ పార్టీల ప్రతినిధులు
- పార్టీల ప్రతినిధులతో ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సమావేశం
- ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన కొత్త సంస్కరణలతో ఉప ఎన్నికలు ఉంటాయని వెల్లడి

## అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క - సారక్క యూనివర్సిటీ

- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు ఉండే ప్రాంతంలో సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ
- అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిలుస్తుందని ఉద్ఘాటించారు
- సమ్మక్క - సారక్క యూనివర్సిటీ లోగో వినూత్నంగా ఉందని తెలిపారు
- యూనివర్సిటీ లోగోలో ట్రైబల్ భాషలు కోయ, బంజారా, గోండు భాషలు పొందుపరచడంపై అభినందించారు ధర్మేంద్ర ప్రధాన్



సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు ఉండే ప్రాంతంలో సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పడుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యానించారు. అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిలుస్తుందని ఉద్ఘాటించారు. సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగోను ఇవాళ(మంగళవారం) ఢిల్లీలో - మిగతా 2 లో

## ప్రాణహిత - చెవెళ్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం
- పలు కీలక అంశాలపై చర్చ
- కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం కొనసాగిస్తున్నట్లు స్పష్టం
- ప్రాణహిత - చెవెళ్ల ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఉద్ఘాటించారు
- సమ్మక్క - సారక్క ప్రాజెక్టు, దేవదుల ప్రాజెక్టులపై సమీక్షించారు



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రాణహిత - చెవెళ్ల ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఉద్ఘాటించారు. తుమ్మడిహట్టి వద్ద రెండు ప్రత్యామ్నాయ మార్గాలపై పరిశీలిస్తున్నట్లు చెప్పుకొచ్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు - మిగతా 2 లో

## ప్రధాని మోదీకి లష్కరే తోయిబా బెదిరింపులు!

- భారత్ 'జల ఉగ్రవాదానికి' పాల్పడుతోందని ఆరోపణ
- మరోసారి భారత్‌పై పహల్గాం తరహా దాడి చేయాలని పాక్ ఆర్మీ చీఫ్‌కు సూచన
- సైఫుల్లా కసూరి బరితెగింపు
- సెప్టెంబర్ 26న పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సింధు జలాల ఒప్పందం అంశాన్ని ఐక్యరాజ్య సమితిలో లేవనెత్తారు
- భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా సింధూ జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించిందని పాక్ ఆరోపించింది



లష్కరే తోయిబా (ఎల్ఈటీ) డిప్యూటీ చీఫ్, పహల్గాం ఉగ్రదాడుల సూత్రధారి సైఫుల్లా కసూరి బరితెగించాడు. ఏకంగా భారత ప్రధాని నరేంద్ర మోదీపై బహిరంగ బెదిరింపులకు దిగాడు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను 'ఫీల్డ్ మార్షల్'గా పేర్కొంటూ, భారత్‌పై మళ్లీ పహల్గాం తరహా దాడి చేసి, మోదీకి గుణపాఠం నేర్పించాలని కారుకూతలు కూశాడు.ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది."మన సుప్రీం - మిగతా 2 లో

## ఆన్‌లైన్‌లో తన డీప్‌ఫేక్ వీడియోలు ఉన్నాయని చెప్పిన నిర్మలా సీతారామన్

- ఆన్‌లైన్‌లో తన డీప్‌ఫేక్ వీడియోలు ఉన్నాయని చెప్పిన నిర్మలా సీతారామన్
- ఏఐతో గొంతులు, గుర్తింపు మార్చి మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరిక
- పెట్టుబడిదారుల కోసం సెబీ, ఎన్‌పీసీఐ ప్రత్యేక యూపీఐ హ్యాండిల్స్
- యూపీఐ ఐడీ, ఖాతా వివరాలు సరిచూసేందుకు 'సెబీ చెక్' ఫీచర్
- ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారే సత్తా భారత్‌కు ఉందని ధీమా



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ టెక్నాలజీ ప్రమాదంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో తన ముఖంతోనే సృష్టించిన పలు డీప్‌ఫేక్ వీడియోలు ప్రచారంలో ఉన్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించి, వాస్తవాలను - మిగతా 2 లో

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో ప్రభుత్వ నిర్ణయం
- కమిటీ ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ
- కమిటీలో కీలక శాఖల కమిషనర్లు, జిల్లా కలెక్టర్
- మత్స్యకార ప్రతినిధులకు కూడా కమిటీలో చోటు
- సీఎం, మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్



కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు, ఈ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కమిటీలో పలువురు కీలక అధికారులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. పరిశ్రమల శాఖ, మత్స్యశాఖ కమిషనర్లతో పాటు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి - మిగతా 2 లో


## నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు కుటుంబం

- రామ్మూర్తినాయుడుకు నివాళి
- స్వగ్రామం నారావారిపల్లెకు సీఎం చంద్రబాబు కుటుంబం
- నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైనం
- నటుడు నారా రోహిత్ చేతుల మీదుగా జరిగిన కార్యక్రమాలు
- స్మృతివనం వద్ద రామ్మూర్తినాయుడుకు నివాళులర్పించిన కుటుంబ సభ్యులు
- ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న మంత్రి నారా లోకేశ్



ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు తమ స్వగ్రామం నారావారిపల్లెను సందర్శించారు. కుటుంబపరమైన ఒక ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొనేందుకు వారు గ్రామానికి విచ్చేశారు. చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా నేడు సంవత్సరీకం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. నారావారిపల్లెలోని వారి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో రామ్మూర్తినాయుడు తనయుడు, నటుడు నారా రోహిత్ సంవత్సరీకం క్రతువు నిర్వహించారు. - మిగతా 2 లో

## రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి రూ.290 కోట్లు



2 లో

- దేవాదాయ శాఖ మంత్రి ఆనం
- పైడితల్లి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఆనం వెంట మంత్రులు అనిత, కొండపల్లి, ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి
- "రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో సమూల మార్పులు తీసుకురావాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది" అన్నారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

# సంపాదకీయం

## తవ్వుకుంటే తట్టెడు



తవ్వకం ఒక పురాతన ప్రక్రియ. నాగరికతలు మొదలైన నాటి నుంచే తవ్వకం ప్రక్రియ మనుషులకు తెలుసు. రకరకాల ప్రయోజనాల కోసం మనుషులు నేలను తవ్వుతారు. వ్యవసాయ అవసరాల కోసంబీ రక్షణ అవసరాల కోసంబీ విలువైన ఖనిజాల వెలికితీత కోసం – మనుషులకు తవ్వకం అలవాటైన పనే! చనిపోయిన మనుషుల మృతదేహా లను, జంతువుల మృతకళేబరాలను పాతిపెట్టడానికి కూడా నేలను తవ్వడం పురాతన కాలం నుంచి వస్తున్న అలవాటే!ఆధునిక కాలంలో తవ్వకాల తీరుతెన్నులు మారాయి. అమూల్య ఖనిజాల కోసమే కాదు, చారిత్రక అవశేషాల కోసం కూడా తవ్వకాలు జరపడం మొదలైంది. తవ్వకాల కారణంగానే అనేక చారిత్రక విశేషాలు బయటపడటంబీ ఒకప్పుడు భూమ్మీద జీవించి అంతరించిపోయిన జీవుల శిలాజాలు బయటపడటం మనకు తెలుసు. చారిత్రక, మానవ పరిణామ అవశేషాల కోసం శాస్త్రవేత్తలు తవ్వకాలు జరుపుతూనే ఉన్నారు.ఒక్కోచోట తవ్వుతుంటే లంకెబిందెల వంటి నిధినిక్షేపాలు బయటపడుతుంటాయి. మరొక్కోచోట తవ్వుతుంటే పురాతన కంకాళాలు బయటపడుతుంటాయి. ఏవి బయట పడినా, వాటితో పాటు చరిత్ర కూడా బయటపడుతుంటుంది. ఘనమైన కట్టడాలను నిర్మించాలంటే, పునాదుల కోసం నేలను తవ్వాలి. మృతులను పూడ్చిపెట్టాలంటే, సమాధుల కోసం తవ్వాలి. కొందరు పాలకులు సమాధులను అద్భుత నిర్మాణాలుగా తీర్చి దిద్దిన ఉదంతాలు చరిత్రలో కోకొల్లలు. అలాంటి వాటిలో ప్రపంచ వింతల్లో ఒకటిగా చెప్పుకొనే తాజ్‌మహల్ ఒకటి. అంతకంటే ముందు ఈజిప్టు సహా పలుచోట్ల సమాధుల మీద పిరమిడ్లు నిర్మించారు.పంటపొలాలకు నీరు పారించడం కోసం కాలువలు తవ్వుతారు. జలసమృద్ధి కోసం బావులు, చెరువులు నిర్మించడానికి కూడా నేలను తవ్వుతారు. రాతికోటలకు రక్షణ కల్పించడానికి చుట్టూ అగడ్తలను తవ్వుతారు. చరిత్రలో పేరు నిలిచిపోవాలనే కోరికతో కొందరు, మరణానంతరం పరలోకంలో అక్కరకొచ్చే పుణ్యాన్ని సంపాదించుకోవాలనే ఆశతో మరికొందరు రాజులు తమ తమ రాజ్యాలలో వాపీ కూప తటాకాదులను శక్తివంచన లేకుండా తవ్వించేవారు.సాధారణంగా నీటి అవసరాలు, రక్షణ అవసరాల కోసం మినహాయిస్తేబీ ఎక్కడైనా గోతులను తవ్వాక, పనులు పూర్తయిన వెంటనే వాటిని పూడ్చిపెడతారు. మన దేశంలోని పలు నగరాల్లో నగరపాలక సంస్థలు రకరకాల పనుల కోసం గోతులు తవ్వి, పనులు పూర్తయ్యాక వాటిని పూడ్చిపెట్టడం మరచిపోతుంటారు. 'ఎవరు తవ్విన గోతిలో వారే పడతారు' అనే సామెత ఉంది. కానీ, మన నగరపాలక సంస్థలు తవ్విపెట్టిన గోతుల్లో తరచుగా సామాన్య జనాలే పడుతుంటారు. కాబట్టి ఎవరు తవ్విన గోతిలో వారే పడతారు అనుకోవడాన్ని కేవలం ఒక అపోహగానే భావించాలి. అయితే, రాజకీయాల్లో మాత్రం గోతి కాడ నక్కల్లా మసలుకొనేవారే రాణిస్తుంటారు.చారిత్రక, శాస్త్ర పరిశోధనల్లోనే కాదుబీ గోతులకు, సమాధులకు భాషా సాహిత్యా ల్లోనూ ప్రాధాన్యం ఉంది. 'అర్ధంతరంగా విప్లవాన్ని ముగించిన వాడు తన గోతిని తానే తవ్వుకున్నవాడు అవుతాడు' అని జర్మన్ రచయిత జార్జ్ బుక్నర్ అన్నాడు. తన గోతిని తానే తవ్వుకోవడం కంటే అవివేకం మరొకటి ఉండదు. 'గత వైభవ మార్గాలన్నీ సమా ధుల వైపే దారితీస్తాయి' అన్నాడు ఇంగ్లిష్ కవి థామస్ గ్రే. సమాధులను తవ్వేటప్పుడే గత వైభవానికి చెందిన ఆనవాళ్లు బయటపడిన సందర్భాలు కోకొల్లలు.మానవ నాగరికత ప్రస్థానంలో ఇంతటి ప్రాశస్త్యమున్న గోతులు తవ్వే విద్యలో పోటీలు లేకపోవడాన్ని లోటుగా భావించిన హంగేరియన్లు – ఆ లోటు తీర్చడానికి సమాధుల కోసం గోతులు తవ్వే పోటీని ప్రారంభించారు. అలాగని ఇదేదో స్థానిక పోటీ కాదు, అంతర్జాతీయ పోటీ. హంగరీ శ్మశాన వాటికల నిర్వహణ సంఘం ఎనిమిదేళ్లుగా పోటీ నిర్వహిస్తూ వస్తోంది. 'కరోనా' కాలంలో రెండేళ్లు ఈ పోటీకి అవరోధం ఏర్పడినా, ఈ ఏడాది ఇటీవల జరిగిన పోటీల్లో లాజ్లో కిస్, రాబర్ట్ నేగీ అనే వారు శరవేగంగా నిర్ణీత కొలతల్లో సమాధి గోతిని తవ్వి విజేతలుగా నిలిచారు.

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ

**మొదటిపేజీ తరువాయి –** మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఇందులో ఉంటారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కోసం, మత్స్యకార వర్గం నుంచి జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ప్రతినిధులకు కూడా ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఉప్పాడ మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ఈ కమిటీ పనిచేయనుంది.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. మత్స్యకారుల సమస్యలపై తాను చేసిన సూచనకు తక్షణమే స్పందించి కమిటీ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ం

## నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు కుటుంబం

**మొదటిపేజీ తరువాయి –** అనంతరం కుటుంబ సభ్యులందరూ కలిసి రామ్మూర్తినాయుడు స్మృతివనం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన స్మృతులను గుర్తుచేసుకుని పుష్పాంజలి అర్పించారు.ఈ కుటుంబ కార్యక్రమానికి సంబంధించిన పలు ఫొటోలను మంత్రి నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. చంద్రబాబు, లోకేశ్, భువనేశ్వరి, నారా రోహిత్‌తో పాటు ఇతర బంధువులు కూడా ఈ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రాణహిత - చెవెళ్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

**మొదటిపేజీ తరువాయి –** 2027 నాటికి పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా బ్యారేజీల పునరుద్ధరణలో ఐఐటీని భాగస్వామ్యం చేస్తామని వెల్లడించారు. వర్షాకాలం అనంతరం రూపకల్పన చేసి ఒక సంవత్సరంలో వీటిని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అలాగే, కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ విచారణ పురోగతిపై సమీక్షించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.సమ్మక్క – సారక్క ప్రాజెక్టు, దేవదుల ప్రాజెక్టులపై సమీక్షించారు. భూ సేకరణ పరిహారంగా రూ.33 కోట్లు విడుదల చేయాలని మంత్రి ఆదేశించారు. డిండి ప్రాజెక్టుపై మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్ల సామర్థ్య పెంపు కోసం కొత్త విధానం సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఐఎస్‌డబ్ల్యూఆర్డ్, సీడీఓ బలోపేతంపై ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.


## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అధికారి సమావేశం




**మొదటిపేజీ తరువాయి –** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించిన నేపథ్యంలో, ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ, మజ్లిస్ సహా పలు పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.రానున్న ఉప ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన నూతన సంస్కరణలతో నిర్వహించనున్నట్లు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంస్కరణలు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అలాగే దేశవ్యాప్తంగా జరగనున్న 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు. అన్ని పార్టీలు సహకరించాలని, మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.

# ఫిజిక్స్‌లో ముగ్గురు శాస్త్రవేత్తలను వరించిన నోబెల్

**మొదటిపేజీ తరువాయి –** ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్ డెవోరెట్, జాన్ ఎం. మార్టినిస్‌లు నోబెల్ పురస్కారానికి ఎంపిక అయ్యారు. క్వాంటం మెకానికల్ టన్నెలింగ్?లో చేసిన పరిశోధనలకు గాను నోబెల్ కమిటీ వారిని ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేసింది. డిసెంబర్ 10న జరిగే కార్యక్రమంలో వీరికి నోబెల్ బహుమతి ప్రదానం చేయనున్నారు. నోబెల్‌కు ఎంపికైన వీరికి డిప్లొమా, బంగారం పతకంతో సహా 11 మిలియన్ స్వీడిష్ క్రోనార్?లు (సుమారు రూ.10.38 కోట్లు) అందిస్తారు.1901 నుంచి 2024 వరకు మొత్తం 118 సార్లు 226 మందికి భౌతిక శాస్త్రంలో నోబెల్ అవార్డు ప్రదానం చేశారు. గతేడాది మెషీన్ లెర్నింగ్ విత్ ఆర్టిఫీషియల్ న్యూరల్ నెట్‌వర్క్ ఆవిష్కరణకు గుర్తింపుగా జాన్ జె.హాప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌లకు నోబెల్ అందించారు.సోమవారం మేరీ ఇ.బ్రుంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమోన్ సకాగుచిలకు వైద్య శాస్త్రంలో నోబెల్ ప్రకటించిన విషయం తెలిసిందే. రోగనిరోధక వ్యవస్థ మన శరీరంపై కాకుండా సూక్ష్మక్రిములపై ఎలా దాడి చేస్తుందో కనుగొన్నందుకు గుర్తింపుగా వీరిని అవార్డుకు ఎంపిక చేసినట్లు నోబెల్ కమిటీ తెలిపింది. నోబెల్ కమిటీ బుధవారం కెమిస్ట్రీ, గురువారం సాహిత్యం, శుక్రవారం శాంతి విభాగాల్లో నోబెల్ విజేతలను ప్రకటించనుంది. అక్టోబర్ 13న




ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని ప్రకటిస్తుంది. మరి ఈసారి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు ఎవరెవరిని వరిస్తుందో చూడాలి.

**ఆల్‌ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం**

స్వీడెన్‌కు చెందిన దిగ్గజ రసాయన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త అయిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్‌కు గుర్తుగా ఏటా డిసెంబర్ 10న ఈ పురస్కారాలు అందిస్తారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని నోబెల్ కమిటీ ఇందుకు ఎంపిక చేస్తుంది. వాస్తవానికి ఆల్‌ఫ్రెడ్ నోబెల్ జీవిత చరమాంకంలో ఒక వీలునామా రాశారు. అందులో తన జ్ఞాపకార్థం, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చినవారికి నోబెల్ బహుమతి ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం తన సంపద మొత్తాన్ని కేటాయించారు. దీనితో 1900 సంవత్సరం జూన్ 29న నోబెల్ ఫౌండేషన్ ఏర్పాటైంది. ఆల్ఫ్రెడ్ నోబెల్ చనిపోయే సమయానికి, నోబెల్ ఫౌండేషన్ పరిధిలోని ఆయన ఆస్తుల విలువ రూ.29.34 కోట్లు. 2024 సంవత్సరం వచ్చేసరికి ఆయన సంపదల విలువ బాగా పెరిగిపోయి ఏకంగా రూ.2,300 కోట్లకు చేరడం విశేషం. నోబెల్ అవార్డు దక్కించుకోవడం అంత సులభం కాదు. ఎందుకంటే నోబెల్ కమిటీ–నామినేషన్లకు సంబంధించిన వివరాలను చాలా గోప్యంగా ఉంచుతుంది. నోబెల్ నియమాల ప్రకారం, కమిటీలోని జడ్జీలు 50 ఏళ్ల పాటు ఈ అవార్డులకు సంబంధించి బహిరంగంగా ఎలాంటి చర్చలు చేయకూడదు. మరో కీలకమైన విషయం ఏమిటంటే, వ్యక్తులు తమను తాము స్వయంగా నోబెల్ అవార్డులకు నామినేట్ చేసుకోలేరు. కానీ ఇతరులు సదరు వ్యక్తులను ఎన్నిసార్లు అయినా నామినేట్ చేయవచ్చు. ఇలా ఇతర వ్యక్తులను నామినేట్ చేసేవారు తమ సిఫార్సులను బహిరంగంగా ప్రకటించుకోవచ్చు. వాస్తవానికి సైన్స్ విభాగంలో నోబెల్ పొందాలంటే, శాస్త్రవేత్తలు చాలా ఏళ్లు నిరీక్షించాల్సి ఉంటుంది. అంతేకాదు వారి పరిశోధన కాల పరీక్షకు నిలబడుతుందని నిరూపించాల్సి ఉంటుంది.

# పాకిస్థాన్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై మళ్లీ బాంబు దాడి

**మొదటిపేజీ తరువాయి –** పాకిస్థాన్‌లో ప్రయాణికుల రైలుపై మరోసారి దాడి జరిగింది. క్వెట్టా వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని దుండగులు జరిపిన పేలుడులో కనీసం ఏడుగురు ప్రయాణికులు గాయపడ్డారు. సింధ్ ప్రావిన్స్‌లోని షికార్‌పూర్ జిల్లాలో మంగళవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ రైలుపై దాడులు జరగడం ఇదే మొదటిసారి కాదు.స్థానిక మీడియా కథనాల ప్రకారం, షికార్‌పూర్ జిల్లాలోని సుల్తాన్ కోట్ రైల్వే స్టేషన్‌కు కిలోమీటరు దూరంలో ఉదయం 8:15 గంటల సమయంలో రైల్వే ట్రాక్‌పై దుండగులు అమర్చిన బాంబు పేలింది. జాఫర్ ఎక్స్‌ప్రెస్ ఆ మార్గం గుండా వెళుతున్నప్పుడు ఈ పేలుడు సంభవించినట్లు షికార్‌పూర్ డిప్యూటీ కమిషనర్ షకీల్ అబ్రో ధృవీకరించారు.ఈ ఘటనలో గాయపడిన ఏడుగురిలో నలుగురిని కంబైన్డ్ మిలిటరీ ఆసుపత్రికి, మిగిలిన ముగ్గురిని షికార్‌పూర్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. పేలుడు తర్వాత ప్రయాణికులను సమీప స్టేషన్లకు తరలించి, రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు ప్రారంభించినట్లు సుక్కూర్ డివిజనల్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి మోహసిన్ అలీ సియాల్ వివరించారు.జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు తరచూ దాడులకు గురవుతోంది. గత నెల సెప్టెంబర్ 24న బలూచిస్థాన్‌లోని మస్తుంగ్ ప్రాంతంలో ఇదే రైలుపై



జరిగిన బాంబు దాడిలో 12 మంది గాయపడ్డారు. ఆ ఘటనలో రైలుకు చెందిన ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. అంతకుముందు ఈ ఏడాది మార్చిలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఉగ్రవాదులు ఇదే రైలును హైజాక్ చేసి, 400 మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకోవడం తీవ్ర కలకలం సృష్టించింది. తాజా ఘటనతో ప్రయాణికుల్లో మరోసారి ఆందోళన నెలకొంది.

# రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి రూ.290 కోట్లు

**మొదటిపేజీ తరువాయి –** విజయనగరం జిల్లాలో దసరా ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధ పైడితల్లి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోంమంత్రి తనేటి వనిత అనిత, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి రూ.290 కోట్లు**

పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కొత్త దశను ఆరంభించిందని తెలిపారు. "రాష్ట్ర ప్రభుత్వం తరపున పైడితల్లికి పట్టువస్త్రాలు సమర్పించడం నాకు గొప్ప గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నాను" అని మంత్రి అన్నారు.ఆలయాల్లో సమూల మార్పులు – ప్రభుత్వం కీలక నిర్ణయం: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, "రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో సమూల మార్పులు తీసుకురావాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది" అన్నారు. కామన్ గుడ్ ఫండ్ ద్వారా 210



ఆలయాల్లో రూ.290 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. పురాతన ఆలయాలను వెలుగులోకి తీసుకురావడం, ధార్మిక సంపదను రక్షించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఆలయాల ఆధునికీకరణతో పాటు, పూజారుల సంక్షేమం, ధూప దీప నైవేద్యం వంటి పథకాలను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు.

ధూప దీప నైవేద్యం పథకం – ఐదు వేల ఆలయాలకు మేలు: "ధూప దీప నైవేద్యం పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 5 వేల ఆలయాలకు నెలకు రూ.10,000 చొప్పున కేటాయిస్తున్నాం. ఆలయాల నిర్వహణకు అవసరమైన సదుపాయాలు, పూజా సామగ్రి అందించడానికి ఈ నిధులు ఉపయోగపడతాయి" అని మంత్రి చెప్పారు.పైడితల్లి ఆలయ పునర్నిర్మాణానికి రూ.1.80 కోట్లు: మంత్రి మాట్లాడుతూ, విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.1.80 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ పనులకు అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతి రాజు చేతుల మీదుగా అక్టోబర్ 9న శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదనంగా అవసరమైతే మరిన్ని నిధులు కూడా కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.దసరా ఉత్సవాలు వైభవంగా–తిరుమల, విజయవాడలో రికార్డు స్థాయి వేడుకలు: రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలలో ఉత్సవాలు గతంలో ఎన్నడూ లేనివిధంగా వైభవంగా నిర్వహించామని మంత్రి అన్నారు. "తిరుమల బ్రహ్మోత్సవాలు, విజయవాడ కనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించింది" అని తెలిపారు.

# ప్రధాని మోదీకి లష్కరే తోయిబా బెదిరింపులు!

**మొదటిపేజీ తరువాయి –** లీడర్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌ను 2025 మే 10న చేసినట్లుగా ప్రధాని మోదీకి గుణపాఠం నేర్పించాలని నేను అభ్యర్థిస్తున్నాను. ఎందుకంటే భారత్ జల ఉగ్రవాదం చేస్తోంది. దిల్లీ ఉద్దేశపూర్వకంగా పాక్ నియంత్రించలేని విధంగా నీటిని విడుదల చేస్తోంది. అందువల్లే పాక్‌ను వరదలు ముంచెత్తున్నాయి. దీనికి భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంటాం."సెప్టెంబర్ 26న పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సింధు జలాల ఒప్పందం అంశాన్ని ఐక్యరాజ్య సమితిలో లేవనెత్తారు. భారత్ నిబంధనలకు విరుద్ధంగా సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసిందని ఆరోపించారు. ఇది జరిగిన కొద్ది రోజుల్లోనే లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్ నేతృత్వంలో పనిచేసే కసూరి ఇదే తరహా ఆరోపణలతో, భారత ప్రధానిపై బెదిరింపులకు దిగడం గమనార్హం. ఇది పాక్‌లో రాజకీయ నాయకులు, ఉగ్రవాదులు భారత్‌కు వ్యతిరేకంగా ఏ విధంగా సమన్వయంతో పనిచేస్తున్నారో బట్టబయలు చేసింది.

**పాక్ ఉగ్రవాదం సంగతేంటి**

పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంతర్జాతీయ వేదికలపై భారత్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ తమ దేశం పెంచిపోషిస్తున్న ఉగ్రవాదాన్ని ఆపడానికి గురించి ఎక్కడా ప్రస్తావించడం లేదు. ముఖ్యంగా పహల్గాం ఉగ్రదాడి తరువాత, ఆ దేశం టెర్రరిజం నిర్మూలన గురించి ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, ఉగ్రవాదులను బహిరంగంగా ప్రోత్సహిస్తూ వచ్చింది. దీనితో భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. దీనితో భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా సింధూ జలాల ఒప్పందాన్ని ఉల్లఘించిందని ఆరోపించింది. ఆ దేశ ప్రధాని ఏకంగా ఐరాసలో తన గోడును వెల్లబుచ్చాడు. అంతేకాదు కశ్మీర్ విషయంలో తన అసలు రంగును బయటపెట్టాడు. "నేను కశ్మీర్ ప్రజలకు అండగా నిలుస్తా. పాకిస్థాన్ వారికి అండగా నిలుస్తుంది. త్వరలోనే కశ్మీర్‌లో భారత్ దౌర్జన్యం ఆగిపోతుందని నేను హామీ ఇస్తున్నాను"



అని షెహబాజ్ ఉడత బెదిరింపులకు దిగారు.

**పహల్గాంలో నరమేధం**


ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు చొరబడి హిందూ పురుషులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించారు. దీనితో భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. అంతేకాదు భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పీఓకేల్లోని ఉగ్రస్థావరాలను, ఉగ్రవాదులను మట్టుబెట్టింది. దీనితో పాక్ నేరుగా భారత్‌పై దాడులకు తెగబడింది. అయితే భారత్ సైన్యం దెబ్బకు తట్టుకోలేక కాళ్లబేరానికి వచ్చింది. 1960 సెప్టెంబర్‌లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంలో భారత్?, పాక్?ల మధ్య సింధు జలాల ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం రావి, బియాస్?, సట్లెజ్ అనే మూడు నదులపై భారత్‌కుబీ సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు నియంత్రణ లభించింది. ఇరుదేశాల మధ్య చాలా సార్లు ఉద్రిక్తతలు తలెత్తినప్పటికీ ఈ ఒప్పందం అమలులోనే ఉండేది. కానీ పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు నరమేధం సృష్టించడంతో భారత్ దీనిని పూర్తిగా నిలిపివేసింది.

## ఆన్‌లైన్‌లో నా డీప్ ఫేక్ వీడియోలు కూడా చూశాను



**మొదటిపేజీ తరువాయి –** వక్రీకరించేందుకే వీటిని రూపొందిస్తున్నారని ఆమె అన్నారు. ముంబైలో మంగళవారం జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025' కార్యక్రమంలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.టెక్నాలజీ పెరిగేకొద్దీ ఆర్థిక మోసాల స్వరూపం కూడా పూర్తిగా మారిపోయిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇదివరకటిలా ఫైర్‌వాల్స్‌ను బద్దలు కొట్టడం కాదని, ఇప్పుడు నేరుగా ప్రజల నమ్మకాన్నే హ్యాక్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించి నేరగాళ్లు గొంతులను అనుకరిస్తున్నారు, వ్యక్తుల గుర్తింపును క్లోన్ చేసి అచ్చం నిజమైన వీడియోల లాంటివి సృష్టిస్తున్నారు. వీటి ద్వారా ప్రజలను సులభంగా మోసం చేస్తున్నారు" అని ఆమె వివరించారు.ఇలాంటి మోసాల నుంచి పెట్టుబడిదారులను కాపాడేందుకు సెబీ, ఎన్‌పీసీఐ కీలక చర్యలు చేపట్టాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా సెబీలో రిజిస్టర్ అయిన బ్రోకర్ల కోసం '.%ఎతీఎ%', మ్యూచువల్ ఫండ్ సంస్థల కోసం '.%ఎట%' అనే ప్రత్యేకమైన యూపీఐ హ్యాండిల్స్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇప్పటికే 90 శాతానికి పైగా బ్రోకర్లు, అన్ని మ్యూచువల్ ఫండ్స్ ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని చెప్పారు.అంతేకాకుండా, 'సెబీ చెక్' అనే కొత్త ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీని ద్వారా పెట్టుబడిదారులు డబ్బు పంపే ముందే బ్రోకర్లు లేదా సంస్థల యూపీఐ ఐడీ, బ్యాంకు ఖాతా వివరాలను (అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్) వెరిఫై చేసుకోవచ్చని సూచించారు. ఈ సదుపాయం వెబ్ పోర్టల్, సార్థి యాప్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఫిన్‌టెక్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, ఆధార్, యూపీఐ, డిజిలాకర్ వంటివి ఆర్థిక కార్యకలాపాల స్వరూపాన్నే మార్చేశాయని అన్నారు. 1.3 బిలియన్ డాలర్లతో 'ఇండియా ఏఐ మిషన్' ప్రారంభించి భారత్ గ్లోబల్ ఏఐ రంగంలోకి దూసుకెళ్లిందని ఆమె గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఉత్పత్తులు, సేవలకు భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారే సత్తా ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. "బాధ్యతాయుతమైన నియంత్రణ అనేది పురోగతికి అడ్డుకట్ట కాదు, అది సురక్షితమైన ప్రయాణానికి సీట్‌బెల్ట్ లాంటిది" అని ఆమె వ్యాఖ్యానించారు.

## అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క - సారక్క యూనివర్సిటీ



**మొదటిపేజీ తరువాయి –** ధర్మేంద్ర ప్రధాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. తెలుగు, హిందీ, మరాఠీతో సహా లోకల్ ట్రైబల్ భాషను మెరుగు పరచవచ్చని వెల్లడించారు ధర్మేంద్ర ప్రధాన్.సమ్మక్క – సారక్క యూనివర్సిటీ లోగో వినూత్నంగా ఉందని తెలిపారు. యూనివర్సిటీ లోగోలో ట్రైబల్ భాషలు కోయ, బంజారా, గోండు భాషలు పొందుపరచడంపై అభినందించారు ధర్మేంద్ర ప్రధాన్. త్వరలో సమ్మక్క – సారక్క యూనివర్సిటీని సందర్శిస్తా, కొత్త క్యాంపస్‌కి శంకుస్థాపన చేస్తానని మాటిచ్చారు. సమ్మక్క – సారక్క ట్రైబల్ యూనివర్సిటీని విభజన చట్టంలో పొందుపరిచారని గుర్తుచేశారు. తాము విభజన చట్టం చేయకపోయినా యూనివర్సిటీ ఏర్పాటుకు కట్టుబడి సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందని నొక్కిచెప్పారు. ఈ యూనివర్సిటీకి రూ. 800 కోట్లకు పైగా నిధులు కేటాయించామని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.

## దేశద్రోహిగా పరిగణించి కఠినంగా శిక్షించాలి

–కట్టెల లింగస్వామి



**తెలంగాణ సేన :** భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై సనాతన ధర్మం పేరుతో దాడి చేసిన మతోన్మాది రాకేష్ కిషోర్ ని దేశద్రోహిగా పరిగణించి కఠిన శిక్ష విధించాలని జూనియర్ అడ్వకేట్ కట్టెల లింగస్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హిందూ మతోన్మాదం భారతదేశంలో రాజ్యాంగాన్ని తొలగించి మనుధర్మాన్ని తీసుకురావాలని చూస్తుంది. అందులో భాగమే ఈ దాడులు అని ఆయన అన్నారు. ప్రతిరోజూ హిందూ ధర్మం పేరుతో దేశంలో ఎక్కడో ఒకచోట ఈ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న దళితులపై, స్త్రీలపై, మైనార్టీలపై రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయి. ఈ మతోన్మాదులు నేడు ఏకంగా అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే దాడికి తెగబడ్డారంటే, ఈ మతోన్మాదులు ఎంతకు బరి తెగించారో అర్థమైతుందన్నారు. దళితులపైన మైనార్టీలపైన తిండి పేరుతో దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తూ దేశంలో అలజడులను సృష్టిస్తున్నారన్నారు. ఈ రోజు దేశ ప్రధాన న్యాయమూర్తి పైనే దాడికి బరితెగించారన్నారు. ఈ దాడి భారత న్యాయ వ్యవస్థ పైన, మరియు భారత రాజ్యాంగం పైన దాడిగా భావించాలని ఆయన అన్నారు. ఇలాంటి మతోన్మాదులను దేశద్రోహులుగా గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి





**ముధోల్:07అక్టోబర్(తెలంగాణ సేన న్యూస్) :** వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ముదిరాజ్ సంఘ నాయకులు అన్నారం. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వాల్మీకి సామాన్య వ్యక్తిగా జీవించి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషులు బోధనల ద్వారా మహర్షిగా మారి అద్భుతమైన రామాయ ణాన్ని రచించిన గొప్ప వ్యక్తి కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్డెంట్ అనిల్ కుమార్ జాదవ్ చేతుల మీదుగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్,మాజీ సర్పంచ్ బోయిడి అనిల్,వీడీసీ అధ్యక్షులు విట్టల్,నాయకులు తాటివార్ రమేష్,జంబుల సాయిప్రసాద్, నారాయణ, ముదిరాజ్ సంఘ నాయకులు కోరి పోతన్న, వరగంటి జీవన్,విష్ణు,భూమేష్, పందరి, సాయి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు తొలి మహిళా సీఎం నేనే. ఎంపీ డీకే అరుణ



**తెలంగాణ సేన న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలని కోరుకుంటున్నట్లు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ తన మనసులోని మాటను వెల్లడించారు. మీడియాతో మాట్లాడుతూ "ప్రతీ వ్యక్తికి ఒక లక్ష్యం ఉండాలి. నా లక్ష్యం సీఎం పదవి. రాష్ట్రానికి తొలి మహిళా ముఖ్యమంత్రిగా కావడమే నా ఆలోచన" అని చెప్పారు.తన చేతుల్లో నిర్ణయం లేకపోయినా, సీఎం అవ్వాలనే ప్రయత్నం మాత్రం ఆపబోనని స్పష్టం చేశారు. మహిళలకు స్థానిక ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు ఉన్నా, వారు గెలిచిన తర్వాత ముందుకు రావడం లేదని ఆమె అభిప్రాయపడ్డారు. తన రాజకీయ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ "మొదటిసారి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయాను. తర్వాత అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయాను. ఆ తరువాత స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలిచాను. ఎమ్మెల్యే అయ్యాను, మంత్రిగా పనిచేశాను. ఇప్పుడు ఎంపీగా ఉన్నాను" అని చెప్పారు.మహిళలు పట్టుదలతో ఉంటే ఏదైనా సాధించగలరని, అందుకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని డీకే అరుణ పిలుపునిచ్చారు.

## వేములవాడ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడికి సన్మానం..



**వేములవాడ, అక్టోబర్ 7 (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు అయినటువంటి శ్రీ అవధూత రజనీకాంత్ వేములవాడ సబ్ కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించబడి బాధ్యతలు చేపట్టినందున వారికి పట్టణ పద్మశాలి సంఘం కార్యవర్గం తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోడం గణేష్, బిక్షపతి, వాసాల నరేందర్, కార్యవర్గ సభ్యులు, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్





**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 7 (తెలంగాణ సేన) :** సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన స్వామి వారి రథోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్వామివారి రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనం అందజేశారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని విప్ వేడుకొన్నారు.

# అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం !!!

### అడ్వకేట్ జగన్ మోహన్ బిఎస్పి నిర్మల్ జిల్లా అధ్యక్షులు.



**నిర్మల్:అక్టోబర్ 07:తెలంగాణ సేన న్యూస్. :** అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో కేసుల పరిశీలన తీర్పు ఇచ్చే ప్రయత్నంలో తలమునకలై ఉన్న చీఫ్ జస్టిస్ గవాయ్ గారిపై మతోన్మాద లాయర్ షూ విసిరి దాడికి యత్నించడం హేయమైన చర్య అని, ఈ సంఘటనకు ఎంత ఖండించిన సరి పోదు అని,భారత న్యాయ వ్యవస్థకు చీకటి రోజు అని బహుజన్ సమాజ్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ అన్నారు.తక్షణమే ఆ మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. భారత న్యాయవ్యవస్థకు ఇది చీకటి రోజు అని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే శిక్ష కఠినంగా ఉండాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజా సంఘాలు బహుజన సంఘాలు గమనించాలని, మరియు ఖండించారని అన్నారు,బహుజన సామాజిక వర్గాలు ఏ ఉన్నత స్థాయికి చేరుకున్నా ఇలాంటి దాడులు పదేపదే జరుగుతున్నాయని..అందుకే రాజ్యాంగా నిర్మాత బాబాసాహేబ్ అంబేద్కర్ గారు చెప్పిన మార్గము బహుజనులు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి గా మారాలని అందుకు వేదికగా బహుజన్ సమాజ్ పార్టీని స్వీకరించి బలోపేతం చేసుకుని రక్షణ పొందాలని,రాజ్యాధికారం కోసం పాటుపడాలని జగన్ మోహన్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిఎస్పీ నాయకులు జోసెఫ్ గంగారాం,లక్ష్మీ యాదవ్,కోక్కరకారి రాజేష్, పూజ,మరియు మహిళ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో పర్గత్ దివస్

### పవిత్ర రామాయణ మహాకవ్యంతో ధర్మ మార్గాన్ని చూపిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

### "మహర్షి వాల్మీకి జీవితం..ప్రతి మనిషిలో మార్పుకు ప్రేరణ.'

### జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్

**నిర్మల్:, అక్టోబర్ 07 తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా: పోలీసు కార్యాలయంలో నేడు పర్గత్ దివస్ సందర్భంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్,మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనిషి జీవనానికి మార్గదర్శక గ్రంథమని, ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికి కూడా ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు.ఆయన చూపిన ఆధ్యాత్మిక, నైతిక విలువలను ప్రతిఒక్కరు తమ జీవితంలో ఆచరించాలి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,ఏ ఓ యూనస్ అలీ, ఆర్ ఐ లు, ఆర్ ఎస్ఐలు, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## కొమరం భీం జయంతి, వర్ధంతికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సెలవు ప్రకటించాలి

### ప్రభుత్వంపై తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య అల్టిమేటం

**నిర్మల్ :అక్టోబర్ 07:తెలంగాణ సేన న్యూస్ :** ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానీయుడు కొమరం భీమ్ జయంతి మరియు వర్ధంతి రోజులను రాష్ట్రవ్యాప్తంగా తప్పనిసరిగా సెలవు దినాలుగా ప్రకటించాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా, తుడుం దెబ్బ జిల్లా కమిటీ నాయకులు నిర్మల్ పట్టణంలోని కొమురం భీం విగ్రహాలకు, డిటిడిఓ కార్యాలయంలోని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వెంకగారి భూమయ్య, కొమరం భీమ్ పోరాటం 'జల్ జంగల్ జమీన్' నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా సాగిందని గుర్తు చేశారు. ఆయన పోరాటం అణగారిన వర్గాల స్వయంపాలన, స్వాభిమానం కోసం సాగిన చరిత్రాత్మక ఉద్యమమని, ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి నిరంతరం స్ఫూర్తినిస్తాయని కొనియాడారు.

కొమరం భీమ్ ఆశయాలను గౌరవిస్తూ, ప్రభుత్వం ఈ మహనీయుడి జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా కలెక్టరేట్లలో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. అంతేకాక,



ఆదివాసి జిల్లాల్లో వేడుకల నిర్వహణ కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయల చొప్పున నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.

ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన భీమ్ వర్ధంతి కేవలం సంస్మరణ దినంగా మిగిలిపోకూడదని, గిరిజనుల హక్కుల పరిరక్షణకు పాలకులు పునరంకితం కావాల్సిన రోజుగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివాసి మ్యూజియం ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. కొమరం భీమ్ ఆశయ సాధనలో భాగంగా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో



పకడ్బందీగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం త్వరలోనే ఒక పెద్ద ఎత్తున కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు వెంకగారి భూమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ అధ్యక్షులు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడుసం గోవర్ధన్, ఆదివాసి నాయకులు మంద మల్లేష్, సూరపు సాయన్న, బోసాని రాజేశ్వర్, రాజుల నారాయణ, అజ్గుల్ సాయినాథ్, అత్రం రాజు, తొడుసం శంభు చెంచు రామకృష్ణ, సూరపు భోజన్న, సాకి నరసయ్య, జుగునాక సౌజన్య, ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్ఫూర్తిదాయకం వాల్మీకి జీవితం



**తెలంగాణ సేన: అక్టోబర్ 07: ( బాసర ) :** నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీలో భారతావని ఆదికవి, రామాయణ కర్త మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఆర్జీయూకేటీలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్. ఏ. గోవర్ధన్, ఓఎస్డి. ప్రొఫెసర్. ఇ. మురళీదర్శన్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఓ ఎస్ డి ప్రొఫెసర్. ఇ. మురళీ దర్శన్ మాట్లాడుతూ మొదటిసారి ఆర్జీయూకేటీ బాసరలో వాల్మీకి జయంతి జరపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భారతదేశం చాలా గొప్పదని ఈనాటికి ప్రపంచానికి మార్గదర్శిగా నిలుస్తున్నదని అన్నారు. ప్రపంచానికే సంస్కారం అందించే ఎన్నో అంశాలు రామాయణంలో ఉన్నాయని అన్నారు. తండ్రీ కొడుకుల సంబంధం, అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల అన్యోన్యత ఇలా ఎన్నో విషయాలు రామాయణం మనకు అందిస్తుందని, 24 వేల శ్లోకాలతో రచించబడ్డ రామాయణం వాల్మీకి రచనా శక్తికి నిదర్శనం అని, ఒక బోయవాడు మహర్షిగా మారడం వాల్మీకి జీవితంలో జరిగిందని, అలాగే ప్రతి వ్యక్తి జీవితంలో కూడా ఏదో ఒక సంఘటన అతన్ని మహోన్నతుని చేస్తుందన్న ఆదర్శాన్ని మనం ఆయన జీవితం ద్వారా తెలుసుకోవాలన్నారు. గతం ఎలాంటిదైనా కావచ్చు కానీ భవిష్యత్తు గొప్పగా ఉండాలన్న సందేశం వాల్మీకి జీవితం ఇస్తుందని చెప్పారు.

ఉపకులపతి ప్రొ. ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను ఈనాటికి రామాయణం మనకందిస్తున్నదని, అటువంటి గొప్ప కావ్యాన్ని రాసి భారతావనికే ఆదికవిగా మారిన మహర్షి వాల్మీకి జీవితం మనకందరికీ ఆదర్శమన్నారు. వాల్మీకి గా మారకముందు ఆయన తన జీవితంలో ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొన్నాడని, వాటిని అధిగమించి మహర్షిగా మారి, యావత్ ప్రపంచానికి తరతరాల వరకు స్ఫూర్తినిచ్చే రామాయణాన్ని రచించి చరితార్థుడయ్యాడన్నారు. విద్యార్థులు రామాయణాన్ని అధ్యయనం చేయడం ద్వారా ఎంతో సంస్కారం, ఉన్నతి అలవాడతాయని అన్నారు రామాయణం వెలుగుజాడల్లో మానవాళి అంతా మహోదయాన్ని చూడాలని లోకమంతా సుభిక్షంగా ఉండి ధర్మం అంతట వెల్లివిరియాల అని కోరుకున్నారు. విద్యార్థులు రామాయణాన్ని కేవలం అధ్యయనం చేయడమే కాకుండా నిజజీవితంలో అందులోని ఆదర్శాలను పాటించడం ద్వారా వాళ్లు కూడా గొప్పవాళ్లుగా మారొచ్చని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా. విఠల్, డా .మహేశ్, డా. నాగాంజనేయులు, డా. దేవరాజు, డా. అజయ్ కుమార్, శ్రీశైలం, డా.శ్రీనివాస్, డా.నాగసాయి, బద్రి, హరికృష్ణ, చిన్నారెడ్డి, సాంస్కృతిక శాఖాధ్యక్షులు డా. కే రాములు, సాంస్కృతిక శాఖ సభ్యులు డా.రమాదేవి, సారిక, ప్రవళిక, రజిత, విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

# బుద్ధుని బోధనలే ఉన్నతమైన జీవితానికి దిక్సూచి

### బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే రమేష్ బాబు

**ముధోల్:అక్టోబర్ 07:తెలంగాణ సేన న్యూస్ :** ప్రపంచానికి శాంతి అహింసాయుత మార్గం చూపిన గౌతమ బుద్ధుని బోధనలు మానవుని ఉన్నతమైన జీవితానికి దిక్సూచి అని భారతీయ బౌద్ధమహసభ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే రమేష్ బాబు అన్నారు. ముధోల్ మండలం అష్ట గ్రామంలో భారతీయ బౌద్ధమహసభ ఆధ్వర్యంలో అశ్విన్ పూర్ణిమను పురస్కరించుకొని వర్షావాస్ ముగింపు ఉత్సవాలను నిర్వహించారు. గౌతమ బుద్ధుడు- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు దీప ధూప పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని ఉన్నతికి బుద్ధుని బోధనలు అనుసరణీయమన్నారు. బుద్ధుడు బోధించిన త్రిశరణలు- పంచశీలాలు- అష్టాంగ మార్గము- నాలుగు ఆర్య సత్యాలు ఆచరించి సుఖవంతమైన జీవితానికి బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ప్రజ్ఞ, శీల్, మైత్రి, కరుణ, ముదిత భావాలను పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నతమైన ఆశయంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. వర్షావాస్ ముఖ్య ఉద్దేశం బుద్ధుని బోధనలు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా గ్రంథ పఠనం చేయడమేనని అన్నారు. విద్యతోనే సర్వతోముక అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ పదాధికారులు శంకర్ కాలేవార్, గంగాధర్ ఉమ్మే, దిగంబర్ కా%శీ%బ్లే, రాజారాం, లక్ష్మణ్, సంబాజీ, విలాస్, భూమన్న, గౌతమి యువజన సంఘం సభ్యులు దావత్ పోతన్న, ఎడ్ల ప్రకాష్, లోళ్ళ దయాకర్, మాజీ సర్పంచ్ కండెల అశోక్, ఉపాసకులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.





# పుష్కరాల నాటికి పోలవరం పూర్తి.. నిమ్మల రామానాయుడు



2027లో నిర్వహించబోయే పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2027లో నిర్వహించబోయే పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను సోమవారం ఆయన ప్రత్యేకంగా కలిసి.. పోలవరం ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు.అనంతరం నిమ్మల మాట్లాడుతూ.. బీహార్ ఎన్నికల అనంతరం ప్రాజెక్టు పరిశీలనకు వస్తానని కేంద్ర మంత్రి వెల్లడించారని వివరించారు. కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు ప్రాధాన్యమిస్తున్నదని, పనులు అతివేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు.

# అమ్మాయి సర్కారు బడికి.. అబ్బాయి ప్రైవేటుకు!.. లింగ వివక్ష నుంచి ఇంకా బయటపడని జనం!



రాష్ట్రంలో ఆడపిల్లలపై ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉన్నది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చైతన్యవంత కార్యక్రమాలు నిర్వహిస్తున్నా, ప్రోత్సాహకాలను అందిస్తున్నా పూర్తిగా తగ్గనే లేదు. అత్యాధునిక సమాజం ఉన్న 21వ శతాబ్దంలోనూ ఈ వివక్ష కొనసాగుతుండటంఆందోళన కలిగిస్తున్నది.చదువుల్లోకనిపించని సమానత్వంవిద్యాశాఖ లెక్కల్లో విస్తుపోయే నిజాలు రాష్ట్రంలో ఆడపిల్లలపై ఇంకా వివక్షకొనసాగుతూనేఉన్నది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చైతన్యవంతకార్యక్రమాలు నిర్వహిస్తున్నా, ప్రోత్సాహకాలను అందిస్తున్నా పూర్తిగా తగ్గనే లేదు. అత్యాధునిక సమాజం ఉన్న 21వ శతాబ్దంలోనూ ఈ వివక్ష కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. అమ్మాయి తక్కువ, అబ్బాయి ఎక్కువ అనే భావన ఇంకా తొలగిపోలేదు. ఇలాంటి లింగవివక్ష నుంచి మన సమాజం బయట పడటంలేదు. మనలో ఎందరో తల్లిదండ్రులు మగ పిల్లలను ప్రైవేట్ బడికి, ఆడపిల్లలను సర్కారు బడికి పంపుతూ వివక్ష చూపుతున్నారు.మగ పిల్లలను పైసలు పెట్టి చదివిస్తుండగా, ఆడపిల్లలను ఉచిత చదువులే ఎక్కువ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.

ఆందోళన కలిగించే ఈ విషయం తాజా విద్యాశాఖ గణాంకాల ద్వారా స్పష్టమైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ అన్న తేడాల్లేకుండా అంతా ఇదే వివక్షను ప్రదర్శిస్తున్నారని తేలింది. ఇలా ఇంటిలోనే లింగవివక్షకు పునాదులు పడుతుండటం ఆందోళనకరం.ఎంత తేడా అంటే..రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూళ్లల్లో మొత్తం 36.93 లక్షల మంది విద్యార్థులు ఉంటే 20.05 లక్షల మంది బాలురు చదువుతున్నారు. అదే బాలికలు కేవలం 16.88 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు. దాదాపు 3.5 లక్షల మంది బాలురు ప్రైవేట్ స్కూళ్లల్లో అధికంగా ఉన్నారు. అదే సర్కారు బడులన్నీ కలిపితే 25.08 లక్షల మంది విద్యార్థులు ఉంటే అబ్బాయిలు 11.64 లక్షల మంది, అమ్మాయిలు 13.43 లక్షల మంది చొప్పున ఉన్నారు. అంటే బాలురతో పోల్చితే బాలికలు 2.3 లక్షల మంది ఎక్కువగా సర్కారు బడుల్లో చదువుతున్నారు. ఈ ఒక్క లెక్క చాలు రాష్ట్రంలో లింగవివక్ష ఏ స్థాయిలో ఉన్నదో తెలుసుకునేందుకు.ల్లిదండ్రుల ఆలోచనల్లో ఇంకా మార్పు రాకపోవడమే ఇందుకు ఓ కారణంగా చెప్పవచ్చు. పైగా ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్న కుటుంబాలు ఫీజుల భారాన్ని మోయలేక ఒకరిని ప్రైవేట్‌కు, మరొకరిని సర్కారు బడులకు పంపిస్తూ నెట్టుకొస్తున్నారు. మరీ ముఖ్యంగా గురుకులాల్లో అత్యధికంగా బాలికలే ఉండటం గమనార్హం.

# శ్రీశైలం అభివృద్ధి దిశగా కీలక అడుగులు.. తిరుపతి తరహాలో అభివృద్ధి!



శ్రీశైలం అభివృద్ధి దిశగా కీలక అడుగులు పడ్డాయి. జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలిగిన పవిత్రమైన శ్రీశైలాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేసేందుకు సమగ్ర కార్యాచరణను ప్రారంభించింది. మరావతి: శ్రీశైలం అభివృద్ధి దిశగా కీలక అడుగులు పడ్డాయి. జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలిగిన పవిత్రమైన శ్రీశైలాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేసేందుకు సమగ్ర కార్యాచరణను ప్రారంభించింది. ఈ మేరకు శ్రీశైల అభివృద్ధిపై అటవీ శాఖ అధికారులతో సోమవారం నాడు ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయ, అటవీ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆధ్యాత్మిక, పర్యాటక, పర్యావరణ దృక్కోణాల్లో శ్రీశైల ప్రాంత అభివృద్ధి కోసం దేవాదాయ, అటవీ శాఖలు సంయుక్త ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. శ్రీశైల క్షేత్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖ, అటవీ శాఖ సమన్వయంతో భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి, పర్యాటకులకు సౌకర్యవంతమైన అనుభవం అందించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని పేర్కొన్నారు

# ఏం..తమాషా చేస్తున్నవా?

'నాకు ప్రాణహాని ఉంది.. నన్ను చంపేలా ఉన్నారు సార్.. రక్షణ కల్పించండి' అంటూ పోలీసులను వేడుకున్న ఓ వ్యక్తికి మెహదీపట్నంసీఐఇచ్చినసమాధానం సభ్యసమాజం తలదించుకునేలా ఉందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి మతపెద్దపై సీఐ దురుసు ప్రవర్తన..తీవ్ర దుర్భాషలాడిన పోలీస్ అధికారిఫిర్యాదుదారుడికి అండగా నిలిచిన మతపెద్దపై మెహిదీపట్నం సీఐ దౌర్జన్యం 'నాకు ప్రాణహాని ఉంది.. నన్ను చంపేలా ఉన్నారు సార్.. రక్షణ కల్పించండి' అంటూ పోలీసులను వేడుకున్న ఓ వ్యక్తికి మెహదీపట్నం సీఐ ఇచ్చిన సమాధానం సభ్యసమాజం తలదించుకునేలా ఉందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'ఇంకా నిన్ను చంపలేదు కదా.. నువ్వు చావలేదు కదా.. మీరూ మీరు కొట్టుకుని చచ్చిపోయాక కేసు నమోదు చేస్తానులే' అంటూ ఆ పోలీసు అధికారి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. ఈ నెల 4న జరిగిన ఈ ఘటనలో ఫిర్యాదుదారుడి తరపున మాట్లాడేందుకు స్టేషన్‌కు వెళ్లిన మతపెద్ద పట్ల కూడా సదరు పోలీసు అధికారి దురుసుగా ప్రవర్తించడం వివాదాస్పదంగా మారింది. ఆ పెద్దమనిషిని ఉద్దేశించి 'ఏం.. తమాషాలు చేస్తున్నవా? నా స్టేషన్‌లో నాకే ఎదురుచెప్తవా? వీడిని గోడకు కూర్చోబెట్టండి' అంటూ తీవ్రంగా దుర్భాష లాడిన ఆడియో సామాజికమాధ్యమాల్లో, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోనే వైరల్‌గా మారింది.అసలు కేసు ఏమిటంటే!మెహదీపట్నం పోలీస్ స్టేషన్‌లో ఈనెల 4వ తేదీన జరిగిన ఘటన ఇది. ఓ ఇంటి యజమానికి, అద్దెకున్నవారికిమధ్యవివాదం కోర్టు లో నడుస్తున్నది. ఇదే సమయంలోతమపైదాడికిచేసేందుకుకొందరుయత్నిస్తు న్నారని, ప్రాణభయం ఉంద నిఫిర్యాదు చేసేందుకు హుమాయున్ నగర్ రాయల్ కాలనీకి చెందిన ఫర్దీన్‌అనేవ్యక్తిపోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు.ఇనుపరాడ్లతో ఇంటి తలుపులను పగులగొట్టి,ఖాళీచేయించాలని చూస్తు న్నారని, తన తండ్రి ఆరోగ్యం బాగాలేదని, స్టేషన్‌కు వెళ్లాడు.

ఈ వ్యవహారంపై తాను డీజీపీ, సీపీ, డీసీపీ,ఏసీపీకికూడాఫిర్యాదు చేశానని చెప్పాడు. అద్దెకు వచ్చే సమయంలో ఆ ఇంటియజమానితో ఒప్పందం మేరకు మరమ్మత్తులు చేయించినట్టు తెలిపాడు.యజమానికుటుం బస భ్యులకు ఆర్థికంగా సాయం చేశానని చెప్పాడు.ఆ ఖర్చులు తనకు తిరిగి ఇవ్వకుండాఇల్లుఖాళీ చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ విషయంలోకోర్టును ఆశ్రయించానని తెలిపాడు.వివాదంకోర్టులో ఉండగానే కొందరు దాడికి యత్నించారని ఫర్దీన్ డయల్ 100కు కాల్ చేశాడు. ఆతర్వాతమెహదీపట్నంపోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. తన సమస్యను పోలీసులకు చెప్పే క్రమంలో మెహిదీపట్నం పోలీస్ ఇన్‌స్పెక్టర్ దూషించినట్టు తెలిసింది. ఫర్దీన్‌కు మద్దతుగా వచ్చినందుకు తనను కూడా తీవ్రపదజాలంతో సీఐ దూషించాడని మతపెద్ద ఫసియుద్దీన్ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తాను ప్రవచనకారుడినని, తన పట్ల ఇన్‌స్పెక్టర్ వ్యవహరించిన తీరు, అతను మాట్లాడిన బూతులు చాలా బాధపెడుతున్నాయంటూ తెలిపారు. ఈ విషయంలో సీపీని కలిసి బాధ చెప్పుకుంటామనీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అని చెప్తుంటే.. క్షేత్రస్థాయి అధికారులు అత్యంత హేయమైన ప్రవర్తనతో పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెడ్డపేరు తీసుకువస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'సార్.. ఎందుకు తిడుతున్నారు?మేంగౌరవంఇస్తున్నాం.మీరిలామాటా ్లడుతున్నారేటి?'




అని సీఐని మతపెద్ద అడిగితే 'నా స్టేషన్‌లో.. నా చాంబర్‌లోకి వచ్చి, నాకే ఎదురు చెప్తవా? మీ మీదనే కేసు నమోదు చేస్తాను' అని సదరు సీఐ బెదిరించారు.సమస్య వస్తే స్టేషన్‌కు వెళ్లాలి'హైదరాబాద్ ప్రజలు పోలీసులకు సహకరించాలి. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా దగ్గరలోని పీఎస్‌కు వెళ్లి ఫిర్యాదు చేయండి. ఇంకా అవసరమైతే పైఅధికారులను కలవండి. మీకు సమస్య ఉంటే నేరుగా నన్ను కలవండి. ప్రజలతో సమన్వయంతో వ్యవహరిస్తాం. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తోపాటు పీపుల్ వెల్ఫేర్ పోలీస్ విధానం అనుసరిస్తాం' ఇవీ హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత వీసీ సజ్జనార్ చేసిన వ్యాఖ్యలు. కానీ క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల తీరు మాత్రం భిన్నంగా కనిపిస్తున్నది

# ఐసీయూలో మంటలు.. ఆరుగురి మృతి



జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ దవాఖానలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదం వల్ల ఆరుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారు. మరింత మంది రోగుల పరిస్థితి విషమంగా ఉందని దవాఖాన అధికారులు తెలిపారు. జైపూర్ దవాఖానలో ఘటనజైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ దవాఖానలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదం వల్ల ఆరుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారు. మరింత మంది రోగుల పరిస్థితి విషమంగా ఉందని దవాఖాన అధికారులు తెలిపారు. రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ సోమవారం దవాఖానను సందర్శించి ఉన్నతస్థాయి కమిటీతో విచారణకు ఆదేశించారు. దవాఖాన ప్రకటన ప్రకారం.. న్యూరో సర్జరీ ఐసీయూ 1లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఉండొచ్చు. ఆ సమయంలో అక్కడ 11 మంది రోగులున్నారు. ప్రమాదం జరగ్గానే అందరినీ అక్కడి నుంచి తరలించారు. కానీ అందులో ఆరుగురు చనిపోయారు.ప్రమాద సమయంలో దవాఖాన ట్రామా సెంటర్‌లో మొత్తం 46 పడకలు రోగులతో నిండి ఉన్నాయి. అయితే దవాఖానలో పొగ వస్తున్నదని చెప్పినా, సిబ్బంది పట్టించుకోలేదని.. మంటలు చెలరేగిన తర్వాత.. మొదట వారే అక్కడి నుంచి పారిపోయారని రోగులు, వారి బంధువులు తెలిపారు. ఐసీయూలో ఎలాంటి అగ్నిమాపక వ్యవస్థ లేదని.. కనీసం మంటలు అర్పడానికి నీళ్లు కూడా లేవని వారు చెప్పారు. దవాఖాన సిబ్బంది నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రోగులు, వారి బంధువులు దవాఖాన ఎదుట ఆందోళన నిర్వహించారు. ప్రమాదం కారణంగా భారీగా పొగ వ్యాపించిందని.. అగ్ని మాపక వాహనాలు మంటలు ఆర్పడానికి వెంటనే వీలు కాలేదని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. అయితే తాము కొందరు రోగులను రక్షించామని దవాఖాన సిబ్బంది తెలిపారు. ఫోరెన్సిక్ టీమ్ దర్యాప్తులో ప్రమాదానికి గల కారణం తెలుస్తుందని జైపూర్ పోలీస్ కమిషనర్ బిజు జార్జ్ జోసెఫ్ తెలిపారు.

# కరీంనగర్‌లో జూబ్లీహిల్స్ మంటలు! జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం

**మంత్రి పొన్నం వ్యాఖ్యలతో అలిగిన అడ్లూరి**


**సీనియర్ల వద్ద ఆవేదన వ్యక్తం చేసిన లక్ష్మణ్**


**మంత్రి అడ్లూరిని బుజ్జగించిన సీఎం రేవంత్**

**అట్ల అనాల్సింది కాదంటూ సముదాయింపు**

**పార్టీ నిర్ణయం తీసుకోవాలన్న శ్రీధర్‌బాబు**

సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అటు ప్రభుత్వంలో, ఇటు పార్టీలో చిచ్చురేపాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అటు ప్రభుత్వంలో, ఇటు పార్టీలో చిచ్చురేపాయి. మీడియా ముందు దళిత మంత్రి పట్ల పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను పార్టీలోని లక్ష్మణ్ సామాజిక వర్గం నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. పొన్నం వ్యాఖ్యలు మీడియాలో రావడం, పార్టీలోని ఒక వర్గం నేతలు ఫిర్యాదు చేయడంతో సోమవారం ఉదయం సీఎం స్వయంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో మాట్లాడినట్టు తెలిసింది. పొన్నం వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దని సముదాయించే ప్రయత్నం చేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మరోవైపు పొన్నం ప్రభాకర్ కూడా ఈ అంశంపై వివరణ ఇచ్చినట్టు సమాచారం. అవి మంత్రి లక్ష్మణ్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు కావని సర్దిచెప్పే ప్రయత్నం చేశారట. లక్ష్మణ్ మాత్రం మీడియా ముందే తనను బాడీషేమింగ్ చేయడంతో పరువుపోయిందని ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం. దీనికి సీఎం కూడా ముభావంగానే తలూపినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. పొన్నంతో మాట్లాడుతానని, బాధపడవద్దని, ఇంకోసారి రిపీట్ కాకుండా చూస్తానని చెప్పినట్టు సమాచారం.కరీంనగర్‌లో కాకమంత్రులు పొన్నం, అడ్లూరి మధ్య జూబ్లీహిల్స్‌లో మొదలైన సెగలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాను తాకినట్టు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. పొన్నం ప్రభాకర్ వ్యవహారశైలిపై మంత్రి శ్రీధర్‌బాబు అనుకూల వర్గం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నదట. సోమవారం కరీంనగర్‌కు చెందిన నేతలు పెద్ద ఎత్తున మంత్రులు శ్రీధర్‌బాబు, లక్ష్మణ్ కుమార్ ఇంటికి వచ్చారు. లక్ష్మణ్‌కుమార్‌కు సంఘీభావం ప్రకటించారు. పొన్నం ప్రభాకర్ ఉద్దేశపూర్వకంగానే మంత్రి శ్రీధర్‌బాబు, ఆయనతో సన్నిహితంగా ఉండే మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. సెప్టెంబర్ 17న కరీంనగర్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ జెండా ఎగురవేయడంపై పొన్నం ప్రభాకర్, ఆయన అనుచరులు బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారట. లక్ష్మణ్‌కు మంత్రి పదవి వచ్చినపుడు కూడా పార్టీ నేతల ముందు అవమానించేలా మాట్లాడారని చెప్పారట.వాస్తవానికి






పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందినవారని, ఇప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో ఆయనకు సంబంధం లేదని స్పష్టంచేశారట. నాన్‌లోకల్ నేత కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో జోక్యం చేసుకోవాలని చూడడం సరికాదని వ్యాఖ్యానించినట్టు సమాచారం. అవసరమైతే ఇదే విషయాన్ని బహిరంగంగా చెప్తామని పలువురు నేతలు మంత్రులతో అన్నట్టు తెలిసింది. అవన్నీ ఒక ఎత్తు అని, తాజాగా చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం సహించరానివని, ఒకటి రెండు రోజుల్లో పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పకపోతే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని కులసంఘాల నేతలు అల్టిమేటం జారీచేసినట్టు పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పొన్నం ప్రభాకర్ అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నప్పుడు అదే వేదికపై ఉన్న మంత్రి గడ్డం వివేక్ ఎందుకు ఖండించలేదని కరీంనగర్ నేతలు ప్రశ్నించినట్టు సమాచారం. సాటి దళిత మంత్రిని బాడీషేమింగ్ చేస్తున్నప్పుడు వివేక్ స్పందించకపోగా గురుశిష్యులు అంటూ శ్రీధర్ బాబు, లక్ష్మణ్ గురించి మాట్లాడారని, ఇదేం పద్ధతి అని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది.

## పార్టీ నిర్ణయం తీసుకోవాలి: మంత్రి శ్రీధర్ బాబు

మంత్రులు సహచరులతో సమన్వయం చేసుకొని వెళ్లే మనస్తత్వంతో ఉండాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. సోమవారం ఆయన సచివాలయంలో మీడియాతో ముచ్చటించారు. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై స్పందిస్తూ.. 'మాకు ప్రాధాన్యం లేదు అని అన్నారు. ఇప్పుడు వాళ్లకే కదా బాధ్యతలు అప్పగించింది? మంత్రులుగా ఉన్నవాళ్లు గవర్నమెంట్ ఇమేజ్‌ను కాపాడాలి. బాధ్యత ప్రభుత్వానికి నష్టం జరుగుతుంది. మాట్లాడే ముందే ఆలోచించి మాట్లాడాలి'అని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై పార్టీ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.ఉమ్మడి జిల్లా కేంద్రంలో తొలిసారి జెండా ఆవిష్కరించే విషయంలో తొలి అవకాశం సీనియర్ మంత్రులకు ఇచ్చారని, తనకు సూర్యాపేట జిల్లాలో జెండా ఆవిష్కరించే అవకాశం కల్పించారని, ఏ జిల్లాలో ఎవరికి జెండా ఆవిష్కరణకు అవకాశం ఇవ్వాలన్నది ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. మీడియా ప్రతినిధులు పొన్నం ప్రభాకర్ గురించి అడిగిన ఒక ప్రశ్నకు స్పందిస్తూ.. 'సొంత జిల్లా అని చెప్పుకుంటున్నవాళ్లు సొంత జిల్లాలోనే పోటీచేయాలి. సొంతజిల్లాను వదిలి ఎందుకు బయటకు వెళ్లినట్టు?' అని ప్రశ్నించారు. తనకు ఆటుపోట్లు కొత్తకాదని, 2001 లో జిల్లా అధ్యక్షుడినైనప్పటి నుంచి చాలా మందిని సమన్వయం చేసుకొని పనిచేశానని గుర్తుచేశారు. తనకు పార్టీయే ముఖ్యమని శ్రీధర్‌బాబు చెప్పారు.

## అన్నా.. నీ విజతకే వదిలేస్తున్నా

పార్టీ కార్యకర్తలు, తన సామాజికవర్గ నేతల ఒత్తిడి నేపథ్యంలో మంత్రి అడ్లూరు లక్ష్మణ్‌కుమార్ స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఫోన్ చేసినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. తనపై ఎందుకు అలాంటి కామెంట్లు చేశారంటూ నిలదీసినట్టు సమాచారం. అయితే 'నిన్ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదు..' అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయడంతో ' పొన్నం అన్నా.. మీ విజతకే వదిలివేస్తున్న' అని చెప్పి మంత్రి అడ్లూరి ఫోన్ కట్ చేసినట్టు చర్చ జరుగుతున్నది.

# ఇండ్లు ఖాళీ చేయించేందుకే కృత్రిమ ముంపు!




మూసీ సుందరీకరణ పేరుతో 84వేల పేదల ఇండ్లను ఖాళీ చేయించాలన్న ఉద్దేశంతోనే ఉస్మాన్‌సాగర్ గేట్లను ఎత్తి ప్రభుత్వమే పేదల ఇండ్ల ముంపునకు గురిచేసిందని కాంగ్రెస్ బహిష్కృతనేత బక్క జడ్సన్ ఆరోపించారు. మూసీ సుందరీకరణ పేరుతో 84వేల పేదల ఇండ్లను ఖాళీ చేయించాలన్న ఉద్దేశంతోనే ఉస్మాన్‌సాగర్ గేట్లను ఎత్తి ప్రభుత్వమే పేదల ఇండ్ల ముంపునకు గురిచేసిందని కాంగ్రెస్ బహిష్కృతనేత బక్క జడ్సన్ ఆరోపించారు. అంతపెద్ద మొత్తంలో ఇండ్లను ఖాళీ చేయిండం సాధ్యం కాదు కాబట్టి, ప్రకృతి వైపరీత్యాన్ని వినియోగించారని విమర్శించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అధికారులు ఆగస్టులో ఉస్మాన్‌సాగర్‌లో ఒక ఫీటు ఎత్తులో రెండు గేట్లను ఎత్తి 3.6 టీఎంసీలు, ఆ తర్వాత హిమాయత్‌సాగర్ ఒక గేటు ఎత్తి 2.73 టీఎంసీలను వదిలారని చెప్పారు.

# ఈ పండు చిన్నగా ఉన్నా చేసే మేలు మాత్రం చాలా పెద్దది వైరస్‌లు కూడా దగ్గరికి రావు



ఈ పండ్లలో విటమిన్ సి స్థాయి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ వల్ల తెల్లరక్త కణాలు పెరుగుతాయి. రోగనిరోధక శక్తి బాగా పని చేస్తుంది. దీని వల్ల వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండవచ్చు. లీచీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో కణాలను రక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ దాడికి గురైన కణాలు బలహీనపడకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుంది. లీచీ తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. కడుపు హాయిగా ఉంటుంది. కడుపు నుంచి వెలువడే జ్యూసులు సమతుల్యంగా పని చేస్తాయి. ఫలితంగా జీవక్రియ సరిగా సాగుతుంది. లీచీ పండ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. బీపీ స్థాయిని నియంత్రణలో ఉంచుతాయి. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఈ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. పోషకాలు మాత్రం ఎక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గే వారు తినేందుకు మంచి ఆప్షన్. ఆకలి అదుపులో ఉంటుంది. శక్తి తగ్గకుండా ఉండేలా చేస్తుంది. లీచీ తినడం వల్ల రక్తప్రసరణ బాగా జరుగుతుంది. ఇందులో కాపర్, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. ఈ ఖనిజాలు రక్తం ద్వారా ఆక్సిజన్ సరఫరా చక్కగా జరిగేలా చేస్తాయి. శరీర భాగాలన్నిటికీ రక్తం సరిగ్గా చేరుతుంది. వేసవిలో డీహైడ్రేషన్ సమస్యకు లీచీ మంచి పరిష్కారం. ఇందులో నీరు, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల శరీరం తేమగా ఉంటుంది. అలసట అనిపించదు. శరీరం ఫ్రెష్‌గా ఉంటుంది. లీచీలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇది చర్మంపై పేరుకున్న మురికిని తొలగిస్తుంది, కాంతిని పెంచుతుంది. అంతేకాకుండా మొటిమలు, ఇతర చర్మ సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. లీచీ పండ్లు తినడం వల్ల మన శరీరానికి చాలా మంచి జరుగుతుంది. ఇందులో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు సరైన మోతాదులో ఉంటాయి కాబట్టి వీటిని రోజూ తినడం చాలా మంచిది. తక్కువ క్యాలరీలు ఉండి ఎక్కువ ఆరోగ్యాన్నిచ్చే లీచీ పండ్లను అందరూ తరచుగా తినడానికి ప్రయత్నించాలి.

# ఈ పండు ఒక్కటి తింటే చాలు జబ్బులన్నీ దూరం క్షణంలో శక్తి రోజంతా హుషారుగా



సపోటా పండు ఆరోగ్యానికి అనేక లాభాలను ఇస్తుంది. ప్రతిరోజూ ఈ పండును ఆహారంలో చేర్చితే శరీరానికి అవసరమైన శక్తి, పోషకాలు అందుతాయి. జీర్ణక్రియ బాగా జరుగుతుంది. చర్మం, కళ్ళు, ఎముకల ఆరోగ్యం మెరుగవుతుంది. అన్ని వయసులవారు ఈ పండును నిత్యం తీసుకోవచ్చు. సపోటా తీయగా రుచిగా ఉండే పండు. ఇది ఆరోగ్యానికి బాగా ఉపయోగపడుతుంది. రోజు సపోటా తింటే రోగాలు దరిచేరవు. శరీరానికి కావలసిన శక్తిని కూడా ఇస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ ఈ పండు తినవచ్చు. సపోటాలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి రక్షణగా పని చేస్తాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకుంటాయి. సపోటా లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణం బాగా జరిగేలా చేస్తుంది. మలబద్ధకం ఉండే వారికి ఇది చాలా మంచిది. అజీర్ణం సమస్యలు తగ్గుతాయి. ఆహారం సరిగ్గా అరిగేలా సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో అవసరం. ఇవి సపోటాలో పుష్కలంగా ఉంటాయి. చర్మం తేలికగా కళ తప్పకుండా ఉండటానికి ఇవి ఉపయోగపడతాయి. చర్మం కాంతివంతంగా కనిపించేందుకు సహాయపడతాయి. సపోటాలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును సమతుల్యంగా ఉంచుతుంది. బీపీ ఎక్కువగా ఉండే వారు తినడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. గుండె ఆరోగ్యం బాగుండటానికి కూడా ఇది సహాయపడుతుంది. ఉదయాన్నే సపోటా తింటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. పని చేసే శక్తి పెరుగుతుంది. రోజంతా చురుకుగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. అలసట అనిపించకుండా ఉంటుంది. సపోటాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. అధిక బరువు ఉన్నవారికి ఇది అనుకూలంగా పనిచేస్తుంది. తక్కువగా తిన్నా తృప్తిగా అనిపిస్తుంది. ఈ పండులో కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ ఉండటం వల్ల ఎముకలకు బలం వస్తుంది. దంతాలు గట్టిగా మారతాయి. శరీర నిర్మాణం బలంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. వయస్సు పెరిగిన వారికీ ఇది మంచిది. సపోటాలో విటమిన్ ఎ, బీటా కెరోటిన్ బాగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. చూపు బలంగా ఉండేందుకు ఇవి సహాయపడతాయి. కంటి పొడి సమస్యలు తగ్గుతాయి. ఎక్కువగా స్క్రీన్ చూస్తున్న వారికి ఈ పండు మేలు చేస్తుంది.

# వేసవిలో డీలా పడకుండా ఉండాలంటే ఈ డ్రింక్ తప్పకుండా తీసుకోవాల్సిందే



వేసవి వేడిని తట్టుకోవడానికి సహజమైన చల్లదనాన్ని అందించే ఆహారాలు తీసుకోవడం అవసరం. అలాంటి వాటిలో కీరదోసకాయ రసం చాలా ఉపయోగకరమైనది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా జీర్ణం, నిద్ర, ఒత్తిడి సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఇది ఉపయోగపడుతుంది.

**వేసవిలో డీలా పడకుండా ఉండాలంటే ఈ డ్రింక్ తప్పకుండా తీసుకోవాల్సిందే**

వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే పండ్లు, కూరగాయలూ తీసుకోవడం చాలా ముఖ్యం. అలాంటి వాటిలో కీరదోసకాయ రసం ముఖ్యమైనది. ఈ రసం తాగడం వల్ల శరీరానికి మంచిగా చలువ కలుగుతుంది. వేడి కారణంగా కలిగే అనేక సమస్యలకు ఇది ఉపశమనం ఇస్తుంది. కీరదోసకాయ రసం తీసుకుంటే మన మెదడు చురుకుగా పని చేస్తుంది. మనసు ఏకాగ్రతగా మారుతుంది. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. చదువు నేర్చుకునే విద్యార్థులు దీనిని తాగితే మంచి ఫలితం పొందగలరు. మొబైల్, టీవీ, పని ఒత్తిడి వల్ల ఆలోచనలు తారుమారవుతున్న ఈ రోజుల్లో ఇది సహాయపడుతుంది. ఈ రసం మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఎప్పుడూ టెన్షన్‌తో ఉండే వ్యక్తులు కీరదోసకాయ రసం తాగితే మానసిక ప్రశాంతత పొందగలరు. ఇది శరీరాన్ని ప్రశాంతంగా ఉంచుతుంది. నిద్ర కూడా బాగా వస్తుంది. రోజూ ఉదయాన్నే తీసుకుంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. కీరదోసకాయ రసంలో ఉండే పీచు, నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. భోజనం తిన్న తర్వాత అజీర్ణం, కడుపు నొప్పి, కాన్స్టిపేషన్ వంటి సమస్యలుంటే దీనిని తాగడం వల్ల ఉపశమనం కలుగుతుంది. చిన్నపిల్లలకూ పెద్దలకూ కూడా ఇది ఉపయోగపడుతుంది. ఈ రసం ఎముకల ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఉన్న ఖనిజాలు ఎముకలను బలంగా ఉంచుతాయి. వయస్సు పెరిగేకొద్దీ ఎముకలు బలహీనమవుతుంటే కీరదోసకాయ రసం సహాయపడుతుంది. ఇది ప్రత్యేకంగా మహిళలకు ఉపయోగపడుతుంది. ఈ రసం గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది మంచిది. రక్త ప్రవాహాన్ని సరిచేస్తుంది. గుండెకు మేలు కలిగించే పోషకాలు ఇందులో ఉన్నాయి. ఇది గుండె సంబంధిత రుగ్మతల నివారణకు తోడ్పడుతుంది. కీరదోసకాయ రసం కండరాలకు బలం ఇస్తుంది. వ్యాయామం చేసే వారు దీన్ని తాగితే శరీరానికి శక్తి లభిస్తుంది. శారీరక శ్రమ పెరిగినప్పుడు ఈ రసం తాగితే అలసట తగ్గుతుంది.

# వంట చేయడానికి ఎక్కువ టైమ్ పడుతోందా ఈ కిచెన్ హ్యాక్స్ తెలిస్తే నిమిషాల్లో రెడీ



ఉద్యోగం చేసే ఆడవారికే కాదు ఇంటి పట్టున ఉండే లేడీస్ కూడా ఈ పేరు వింటే కంగారు పడతారు. అదే ఈ రోజు ఏం వంట చేయాలి? అని.. వంట చేయడం అంత సులభం కాదు. అందులోనూ ఇంట్లో కాలేజీలు, ఆఫీసులకు వెళ్లేవారు ఉంటే ఇక ఆ హడావిడి మామూలుగా ఉండదు. మండే వచ్చిందంటే మొదలయ్యే ఈ హంగామా మళ్లీ వారాంతం వరకు ఆడవారిని పరుగులు పెట్టిస్తుంటుంది. అందుకే ఈ టిప్స్ పాటిస్తే మీ వంట సమయం చాలా తేలికగా మారుతుంది... గంటల తరబడి కిచెన్ లో చెమటలు కక్కుతూ వంట చేయడం భారంగా మారుతోందా? అయితే, వంటగదిలో రోజువారీ పనులను సులభతరం చేసేందుకు కొన్ని సృజనాత్మక కిచెన్ హ్యాక్స్ గురించి మీరు తెలుసుకోవాల్సిందే. ఈ హ్యాక్‌లు సాధారణ పద్ధతులతో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా వంట చేసే సమయాన్ని సంతోషంగా మార్చుతాయి.

**ఉల్లిపాయలను సులభంగా కట్ చేయడం**

ఉల్లిపాయలను కత్తిరించేటప్పుడు కళ్లు మండే సమస్యను తప్పించుకోవడానికి ఒక సులభమైన ఉపాయం ఉంది. ఉల్లిపాయలను కట్ చేయడానికి ముందు వాటిని పది నిమిషాల పాటు ఫ్రీజర్‌లో ఉంచితే, కళ్లలో నీరు రాకుండా సులభంగా కత్తిరించవచ్చు. ఈ ట్రిక్ వంటగదిలో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా ఇబ్బందిని తగ్గిస్తుంది.

**టమోటాల తొక్క తీయడం**

టమోటాలను సాస్‌లు లేదా కూరల కోసం ఉపయోగించేటప్పుడు తొక్క తీయడం కొంత శ్రమతో కూడుకున్న పని. దీన్ని సులభతరం చేయడానికి, టమోటాలను ముందుగా ముప్పై సెకన్ల పాటు వేడి నీటిలో ముంచి, ఆ తర్వాత చల్లని నీటిలో వేయాలి. ఈ పద్ధతితో తొక్క సులభంగా ఊడిపోతుంది, సమయం మరియు శ్రమ రెండూ ఆదా అవుతాయి.

**వెల్లుల్లి సులభంగా ఒలిచే ఉపాయం**

వెల్లుల్లి తొక్క తీయడం చాలా మందికి కష్టమైన పనిగా అనిపిస్తుంది. ఈ సమస్యను అధిగమించడానికి, వెల్లుల్లి గుండ్లను పది నుండి పదిహేను సెకన్ల పాటు మైక్రోవేవ్‌లో ఉంచితే తొక్క సులభంగా వచ్చేస్తుంది. ఈ సులభమైన ట్రిక్ వంటలో వేగాన్ని పెంచుతుంది.

**మసాలాలను తాజాగా ఉంచడం**

మసాలా పొడులు ఎక్కువ కాలం తాజాగా ఉండాలంటే వాటిని సరైన రీతిలో నిల్వ చేయడం ముఖ్యం. మసాలాలను గాలి చొరబడని డబ్బాలలో ఉంచి, ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే వాటి సుగంధం మరియు రుచి ఎక్కువ కాలం నిలిచి ఉంటాయి. ఈ హ్యాక్ మీ వంటలకు రుచిని జోడిస్తూ సమయాన్ని ఆదా చేస్తుంది.

**కూరగాయలను వేగంగా ఉడికించడం**

కూరగాయలను త్వరగా ఉడికించడానికి, వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి, వేడి నీటిలో కొద్దిగా ఉప్పు వేసి ఉడికించడం ఉత్తమం. ఈ పద్ధతి వంట సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది మరియు కూరగాయల రుచిని కాపాడుతుంది.

**అరటిపండ్లను తాజాగా ఉంచే ట్రిక్**

అరటిపండ్లు త్వరగా పాడవకుండా ఉండాలంటే, వాటి కాడలను ప్లాస్టిక్ ర్యాప్‌తో చుట్టడం ఒక సులభమైన ఉపాయం. ఈ హ్యాక్ అరటిపండ్లను ఎక్కువ రోజులు తాజాగా ఉంచడంలో సహాయపడుతుంది, తద్వారా ఆహార వృథాను తగ్గిస్తుంది.

**గుడ్డను సులభంగా ఒలిచే పద్ధతి**

ఉడికించిన గుడ్డును ఒలిచేటప్పుడు పెంకు సులభంగా రావాలంటే, గుడ్డును ఉడికించిన వెంటనే చల్లని నీటిలో వేసి, నీటిలో కొద్దిగా బేకింగ్ సోడా కలపాలి. ఈ పద్ధతి గుడ్డు పెంకును సులభంగా తొలగించడంలో సహాయపడుతుంది, సమయాన్ని ఆదా చేస్తుంది.

# పరిగడపున చెంచా నెయ్యి చేసే అద్భుతం ఈ వ్యాధులన్నింటికి చెక్



నెయ్యి, భారతీయ వంటకాల్లో ఒక అద్భుతమైన పదార్థం, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలువబడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, ఉదయాన్నే ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవడం నుండి రోగనిరోధక శక్తి పెరగడం వరకు అనేక లాభాలు ఉన్నాయి. అయితే, ఈ అలవాటు అందరికీ సరిపడకపోవచ్చు. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, ఎవరు దీనిని తీసుకోకూడదనే విషయాలను వివరిస్తుంది. ఈ సమాచారం ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం మీకు మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం జీర్ణవ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. నెయ్యిలోని బ్యూటైరిక్ ఆమ్లం గట్ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది జీర్ణ ఎంజైమ్‌ల స్రావాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఒక చెంచా నెయ్యి తీసుకోవడం వల్ల రోజంతా జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది.

**రోగనిరోధక శక్తిని పెంచడం**

నెయ్యిలో విటమిన్లు మరియు ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. ఈ అలవాటు సీజనల్ జబ్బులను నివారించడంలో మరియు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది.

**శరీర శక్తిని పెంపొందించడం**

నెయ్యిలోని మీడియం-చైన్ ఫ్యాటీ ఆమ్లాలు త్వరగా శక్తిగా మారతాయి. ఉదయాన్నే నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి స్థిరమైన శక్తి లభిస్తుంది, ఇది రోజంతా చురుకుదనాన్ని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇది మెదడు స్పష్టతను మెరుగుపరచడంతో పాటు, అలసటను తగ్గిస్తుంది.

**చర్మం, జుట్టు ఆరోగ్యం**

నెయ్యిలోని యాంటీఆక్సిడెంట్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మాన్ని పోషిస్తాయి, డ్రైనెస్ మరియు వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం చర్మానికి సహజమైన గ్లోను అందిస్తుంది. అదే విధంగా, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జుట్టు రాలడాన్ని నివారించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది.

**ఎవరు నెయ్యి తీసుకోకూడదు?**

ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం అందరికీ సరిపడకపోవచ్చు. గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, లేదా లాక్టోస్ ఇంటాలరెన్స్ ఉన్నవారు నెయ్యిని అతిగా తీసుకోవడం మానుకోవాలి. అలాగే, అధిక బరువు లేదా మధుమేహం ఉన్నవారు నెయ్యిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ఈ అలవాటును ప్రారంభించే ముందు వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం

# ఏ విటమిన్ తక్కువైనా మీ జుట్టుకు తిప్పలు తప్పవు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తీసుకోవాల్సిందే






జుట్టు ఆరోగ్యం కోసం కొన్ని ముఖ్యమైన విటమిన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి శరీరానికి శక్తిని ఇచ్చే ప్రక్రియలతో పాటు జుట్టు కుదుళ్లను బలంగా ఉంచేందుకు కూడా సహాయపడతాయి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. పొడిబారిన జుట్టు సమస్యతో బాధపడేవారు జింక్ ఉపయోగాన్ని తప్పనిసరిగా గుర్తించాలి. జుట్టు మృదువుగా మారే ప్రక్రియలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జింక్ స్థాయి తక్కువగా ఉంటే జుట్టు బలహీనంగా మారుతుంది. అందుకే జింక్ ఉండే ఆహారాలను నిత్యం తీసుకోవడం మంచిది. విటమిన్ సి లాగే విటమిన్ ఇ కూడా జుట్టుపై ప్రభావాన్ని చూపుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ ను తగ్గించే శక్తి దీనిలో ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్లను రక్షిస్తుంది. దెబ్బతిన్న కుదుళ్లు మళ్లీ బలంగా మారేలా చేస్తుంది. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. విటమిన్ డి సమృద్ధిగా ఉన్నప్పుడు జుట్టు ఎదుగుదల మెరుగవుతుంది. కొన్ని అధ్యయనాలు కూడా దీన్ని సమర్థించాయి. కొత్త కుదుళ్లు తలపై ఏర్పడేందుకు ఇది సహాయపడుతుంది. రోజూ కొంత సూర్యరశ్మిని తీసుకోవడం ద్వారా శరీరానికి విటమిన్ డి అందుతుంది. జుట్టు పలచబడటం, ఊడటం లాంటి సమస్యలకు విటమిన్ లోపాలే కారణమవుతాయి. అలాంటి లోపాలను సరిదిద్దేందుకు కొన్ని సప్లిమెంట్స్ అవసరం అవుతాయి. వీటిని డాక్టర్ల సూచన మేరకు తీసుకోవడం మంచిది. ఈ సప్లిమెంట్స్ ద్వారా శరీరంలో అవసరమైన విటమిన్స్ సమతుల్యంగా చేరతాయి. జుట్టుకు మేలు చేసే విటమిన్స్ లో విటమిన్ బి7 కూడా ముఖ్యమైనది. ఇది కుదుళ్ల బలాన్ని పెంచుతుంది. జుట్టు ఎదుగుదలలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. బయోటిన్ అనే రూపంలో ఈ విటమిన్ అందుబాటులో ఉంటుంది. ఈ విటమిన్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో ఐరన్ అవసరమైనంతగా పనిచేయాలంటే విటమిన్ సి ఉండాలి. ఐరన్ శోషణకు ఇది తోడ్పడుతుంది. విటమిన్ సి లోపం వల్ల ఐరన్ సమర్థవంతంగా పని చేయకపోవచ్చు. జుట్టు ఎదుగుదలకు ఇది అవసరం. ఫలితంగా జుట్టు ఆరోగ్యం మెరుగవుతుంది. విటమిన్ సి జుట్టు కుదుళ్లను కాపాడుతుంది. బలహీనంగా ఉన్న కుదుళ్లను బలంగా మారుస్తుంది. జుట్టు పాడవకుండా చూసుకుంటుంది. జుట్టు బాగా పెరగాలంటే కుదుళ్లు బలంగా ఉండాలి. కాబట్టి విటమిన్ సి తీసుకోవడం చాలా అవసరం. ఈ విటమిన్లు సరైన మోతాదులో శరీరానికి చేరితే జుట్టు ఆరోగ్యం బాగుంటుంది. ఏ విటమిన్ తక్కువైనా జుట్టు సమస్యలు వస్తాయి. అందుకే డాక్టర్ సలహాతో సరైన ఆహారం తీసుకోవాలి. అప్పుడే జుట్టు బలంగా, పొడిబారకుండా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# ఈ పండు ఒక్కటి తింటే చాలు జబ్బులన్నీ దూరం క్షణంలో శక్తి రోజంతా హుషారుగా

# ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్ తింటే ఏమవుతుందో తెలుసా తప్పక తెలుసుకోండి



కాలంలో ఓట్స్ వాడకం బాగా పెరిగింది. చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్‌ని ఎక్కువగా తింటున్నారు. పైగా పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా ఓట్స్ మంచివని చెబుతున్నారు. ఓట్స్‌లో ప్రొటీన్‌లు, కార్బోహైడ్రేట్‌లు, పొటాషియం, ఐరన్, విటమిన్ బీ6, మెగ్నీషియం, కాల్షియం వంటివి సమృద్ధిగా లభిస్తాయి. అందుకే ఓట్స్‌ని ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్‌గా చాలా మంది ఫాలో అవుతున్నారు. అయితే, మంచివని ఓట్స్‌ని రోజూ తింటున్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి.. ఓట్స్ లో ఫాస్ఫరస్, మెగ్నీషియం, ఐరన్, జింక్, ఫోలేట్, విటమిన్ బి 1, విటమిన్ బి 5 వంటి ముఖ్యమైన విటమిన్లు ఉంటాయి. ఓట్స్‌లో ఉండే బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్లు కొలెస్ట్రాల్ స్థాయిలను, ముఖ్యంగా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీంతోపాటు మంచి కొలెస్ట్రాల్ ను పెంచి గుండె జబ్బులను తగ్గించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రోజు ఉదయం పూట ఓట్స్ తినడం వల్ల గుండె సమస్యలు రాకుండా ఉంటాయని వైద్య నిపుణులు అంటున్నారు. ఓట్స్‌లోని కరిగే ఫైబర్లు రక్తంలో గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తాయి. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయ పడతాయి. డయాబెటిస్ ఉన్నవారికి, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉన్నవారికి ఇది చాలా మంచిది. ఇది భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నిరోధిస్తుంది. కరిగే, కరగని ఫైబర్లు ఓట్స్‌లో ఉంటాయి. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఓట్స్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల కేలరీలు తీసుకోవడం తగ్గుతుంది. తద్వారా బరువు నియంత్రణలో ఉంటుంది. రోజు ఉదయాన్నే అల్పాహారంలో భాగంగా ఓట్స్ తీసుకోవడం వల్ల సులువుగా బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. ఓట్స్‌లో సపోనిన్లు అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలైన ఎక్జిమా, సోరియాసిస్ వంటి వాటిని దూరం చేస్తాయి

ఓట్స్‌లో ఉండే బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్లు కొలెస్ట్రాల్ స్థాయిలను, ముఖ్యంగా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీంతోపాటు మంచి కొలెస్ట్రాల్ ను పెంచి గుండె జబ్బులను తగ్గించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రోజు ఉదయం పూట ఓట్స్ తినడం వల్ల గుండె ఇటీవల

# నష్టాల్లో స్టాక్ మార్కెట్లు దేశీయ స్టాక్ మార్కెట్లు



వరుసగా మూడోరోజు నష్టపోయాయి. దేశీయ ఎగుమతులపై అమెరికా అధిక సుంకాలను విధించడంతో మదుపరులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ కీలక మైలురాయి 80 వేల స్థాయిని కోల్పోయింది. ముంబై, ఆగస్టు 29 : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టపోయాయి. దేశీయ ఎగుమతులపై అమెరికా అధిక సుంకాలను విధించడంతో మదుపరులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ కీలక మైలురాయి 80 వేల స్థాయిని కోల్పోయింది. వారంతపు ట్రేడింగ్ ముగిసే సరికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 270.92 పాయింట్లు కోల్పోయి 79,809.65 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 74.05 పాయింట్లు కోల్పోయి 24,426.85 వద్ద ముగిసిందిమహీంద్రా అండ్ మహీంద్రా షేరు 2.96 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 2.21 శాతం నష్టపోయింది.దీంతోపాటు ఇన్ఫోసిస్ 2 శాతం, ఎన్‌టీపీసీ, టాటా మోటర్స్, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, ఎటర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్, నష్టపోయాయి.కానీ, ఐటీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, ట్రెంట్, లార్సెన్ అండ్ టుబ్రో, కొటక్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు లాభాల్లో ముగిశాయి.రంగాలవారీగా చూస్తే రియల్టీ 1.33 శాతం నష్టపోగా, ఎనర్జీ 1.01 శాతం, ఐటీ, వాహన, ఆయిల్ అండ్ గ్యాస్, సర్వీసెస్ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించలేదు. కానీ, ఎఫ్ఎంసీసీ, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.11 లక్షల కోట్లు ఆవిరిదేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నష్టపోవడంతో మదుపరులు లక్షల కోట్ల సంపద హారతి కర్పూరంలా కరిగిపోతున్నది. వరుసగా మూడు రోజుల్లో మదుపరులు రూ.11 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. బీఎస్‌ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.11,21,459.36 కోట్లు కరిగిపోయి రూ.4,43,65, 504.08 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది.

# నష్టాల్లో స్టాక్ మార్కెట్లు దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టపోయాయి.

దేశీయ ఎగుమతులపై అమెరికా అధిక సుంకాలను విధించడంతో మదుపరులు ి గురయ్యారు. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ కీలక మైలురాయి 80 వేల స్థాయిని కోల్పోయింది. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టపోయాయి. దేశీయ ఎగుమతులపై అమెరికా అధిక సుంకాలను విధించడంతో మదుపరులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ కీలక మైలురాయి 80 వేల స్థాయిని కోల్పోయింది. వారంతపు ట్రేడింగ్ ముగిసే సరికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 270.92 పాయింట్లు కోల్పోయి 79,809.65 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 74.05 పాయింట్లు కోల్పోయి 24,426.85 వద్ద ముగిసింది.మహీంద్రా అండ్ మహీంద్రా షేరు 2.96 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 2.21 శాతం నష్టపోయింది.దీంతోపాటు ఇన్ఫోసిస్ 2 శాతం, ఎన్‌టీపీసీ, టాటా మోటర్స్, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, ఎటర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్, నష్టపోయాయి.కానీ, ఐటీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, ట్రెంట్, లార్సెన్ అండ్ టుబ్రో, కొటక్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు లాభాల్లో ముగిశాయి.రంగాలవారీగా చూస్తే రియల్టీ 1.33 శాతం నష్టపోగా, ఎనర్జీ 1.01 శాతం, ఐటీ, వాహన, ఆయిల్ అండ్ గ్యాస్, సర్వీసెస్ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించలేదు. కానీ, ఎఫ్ఎంసీసీ, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.11 లక్షల కోట్లు ఆవిరిదేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నష్టపోవడంతో మదుపరులు లక్షల కోట్ల సంపద హారతి కర్పూరంలా కరిగిపోతున్నది. వరుసగా మూడు రోజుల్లో మదుపరులు రూ.11 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. బీఎస్‌ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.11,21,459.36_ గిపోయి రూ.4,43,65, 504.08 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది.



# మళ్లీ పెరిగిన బంగారం ధర.. వెండి ఒకే రోజు రూ.3వేలు జంప్..!




బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా బలమైన ట్రెండ్ నేపథ్యంలో ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో మంగళవారం 24 క్యారెట్ల పసిడి ధర రూ.600 పెరిగి.. తులం ధర రూ.1,00,770కి చేరుకుంది. 22 క్యారెట్ల పుత్తడి ధర రూ.500 పెరిగి తులం ధర రూ.1,00,400కి చేరుకుంది.బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా బలమైన ట్రెండ్ నేపథ్యంలో ధరలు పెరిగాయి.

దేశ రాజధాని ఢిల్లీ నగరంలో మంగళవారం 24 క్యారెట్ల పసిడి ధర రూ.600 పెరిగి.. తులం ధర రూ.1,00,770కి చేరుకుంది. 22 క్యారెట్ల పుత్తడి ధర రూ.500 పెరిగితులం ధర రూ.1,00,400కి చేరుకుంది. మరో వైపు వెండి రూ.3వేలు పెరిగి.. తులం ధర రూ.1,18,000కి పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది.ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ లిసా కుక్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలగించడం ప్రభావం చూపిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. పెట్టుబడిదారులు సాంప్రదాయ సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపడంతో బంగారం ధరలు పెరిగాయి. ఈ నిర్ణయం సెంట్రల్ బ్యాంకు స్వతంత్రపై ఆందోళనలు రేకెత్తించింది. అలాగే, ట్రంప్ చర్యలు వడ్డీ రేట్లను త్వరగా తగ్గించడానికి ఫెడ్ నాయకత్వంపై అదనపు ఒత్తిడిని తీసుకువచ్చారు. ఇది బంగారానికి ప్రయోజనం చేకూర్చే చర్యగా సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా బంగారం 0.37 శాతం పెరిగి ఔన్స్‌కు 3,378.37 డాలర్లకు ఎగిసింది. మరోవైపు, స్పాట్ సిల్వర్ 0.21 శాతం తగ్గి ఔన్స్‌కు 38.48కి చేరుకుంది.అధ్యక్షుడు ట్రంప్ ఫెడ్ గవర్నర్ లిసా కుక్‌ను తొలగించిన తర్వాత యూఎస్ సెంట్రల్ బ్యాంక్ స్వతంత్రపై ఆందోళనల మధ్య డాలర్ మళ్లీ బలహీనపడడంతో స్పాట్ గోల్డ్ పెరిగిందని కోటక్ సెక్యూరిటీస్‌లోని ఏవీపీ కమోడిటీ రీసెర్చ్ కైనత్ చైన్వాలా తెలిపారు. సుంకాలపై అనిశ్చితి సైతం పెరుగుదలకు కారణమని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. ఆగస్టు 27 నుంచి భారతదేశంపై అదనంగా 25 శాతం సుంకం విధించాలన్న ట్రంప్ చర్యలు.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు శాంతి చర్చలలో ఏదైనా అర్థవంతమైన పురోగతిపై వ్యాపారులను సందిగ్ధంలో పడేస్తున్నాయి. మరో వైపు సెంట్రల్ బ్యాంకులు తమ బంగారం నిల్వలు పెంచుకుంటున్నాయి. ముఖ్యంగా చైనా, టర్కీ, బంగారు నిల్వలను భారీగా కొనుగోళ్లు చేయడంతో మార్కెట్‌లో ఊపు వస్తుందని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే 22 క్యారెట్ల పసిడి రూ.93,550 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.1,02,060 పలుకుతున్నది. వెండి కిలోకు రూ.1.30లక్షలుగా ఉంది

# మార్కెట్లకు అమెరికా సెగ..

81 వేల దిగువకు సెన్సెక్స్ దేశీయ స్టాక్ మార్కెట్లకు అమెరికా సెగ గట్టిగానే తాకింది. భారత్ ఉత్పత్తులపై అదనంగా 25 శాతం ప్రతీకార సుంకాన్ని విధించనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ముంబై, ఆగస్టు 26: దేశీయ స్టాక్ మార్కెట్లకు అమెరికా సెగ గట్టిగానే తాకింది. భారత్ ఉత్పత్తులపై అదనంగా 25 శాతం ప్రతీకార సుంకాన్ని విధించనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా నష్టపోయాయి. ఇంట్రాడేలో 900 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్ 81 వేల కీలక మైలురాయిని కోల్పోయింది. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 848.37 పాయింట్లు లేదా 1.04 శాతం నష్టపోయి 80,786.54 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 255.70 పాయింట్లు లేదా 1.02 శాతం నష్టపోయి 24,712.05 వద్దకు జారుకున్నది. ఇంట్రాడేలో 278 పాయింట్లు నష్టపోయింది. ఔషధ ధరలను 1,500 శాతం వరకు తగ్గించాలని ఫార్మా కంపెనీలకు ట్రంప్ సూచించడంతో ఫార్మా రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికిగురయ్యాయి.ఎదుపరుల్లోసెంటిమెంట్ నిరాశాజ నకంవడ్డీరేట్లను తగ్గించాలని ఫెడరల్ రిజర్వు చైర్మన్‌పై డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి తేవడం మార్కెట్లో సెంటిమెంట్‌ను నిరాశపరిచిందని దలాల్ స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. దీంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఈక్విటీ మార్కెట్ల నుంచి భారీగా నిధులను నెలలోనే రూ.30 వేల కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్న ఎఫ్ఐఐలు..మొత్తం ఈ కోట్లకుపైగానిధులనుతరలిం చుకుపోయారు. సన్‌ఫార్మా షేరు 3.40 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది.టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లురెండుశాతానికిపైగాజారు కున్నాయి. రిలయన్స్, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఎల్అండ్‌టీ, బీఈఎల్, టైటాన్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్బీఐ, కొటక్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటర్స్, ఎటర్నల్, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్‌షేర్లునష్టపోయాయి.కానీ హెచ్ యూఎల్, మారుతి, ఐటీసీ, టీసీఎస్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు మూడు శాతం వరకు లాభపడ్డాయి.బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.68 శాతం నష్టపోగా, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.34 శాతం పతనం చెందింది.రంగాలవారీగా రియల్టీ 2.24 శాతం నష్టపోగా, మెటల్ 2.10 శాతం, టెలికాం 2.04 శాతం, ఎనర్జీ 1.68 శాతం, హెల్త్‌కేర్ 1.65 శాతం, యుటిలిటీ 1.61 శాతం, ఇండస్ట్రియల్స్ 1.59 శాతం, పవర్ 1.53 శాతం చొప్పున పడిపోయాయి. కేవలం ఎఫ్ఎంసీజీ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి.5.41 లక్షల కోట్లు ఆవిరిస్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోవడంతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోయాయి. సెన్సెక్స్ ఒక్క శాతానికి పైగా నష్టపోవడంతో మదుపరులు రూ.5 లక్షల కోట్లకు పైగా సంపద కర్పూరంలా కరిగిపోయింది. బీఎస్‌ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.5,41,542.83 కోట్లు కరిగిపోయి రూ.4, 49,45,420.62 కోట్లు (5.12 ట్రిలియన్ డాలర్లు) కు పడిపోయింది



# మొరాయించిన ఎయిర్‌టెల్ సేవలు.. కంపెనీపై యూజర్ల ఆగ్రహం..!

భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ మరోసారి మొరాయించింది. ఈ సారి బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ సహా పలు కీలక నగరాల్లో ప్రభావం కనిపించింది. ఈ నెల 8న ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ నిలిచిపోయిన విషయం తెలిసిందే.భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ మరోసారి మొరాయించింది. ఈ సారి బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ సహా పలు కీలక నగరాల్లో ప్రభావం కనిపించింది. ఈ నెల 8న ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ నిలిచిపోయిన విషయం తెలిసిందే. దాంతో కాల్స్, ఎస్ఎంఎస్, ఇంటర్‌నెట్ సేవలు స్తంభించాయి. డౌన్‌డెటెక్టర్ నుంచి వచ్చిన డేటా ప్రకారం.. మధ్యాహ్నం 12:15 గంటల ప్రాంతంలో ఫిర్యాదులు వచ్చాయి. 7,100 మందికి పైగా వినియోగదారులు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ పనిచేయడం లేదని పేర్కొన్నారు. ఎయిర్‌టెల్ కస్టమర్ సపోర్ట్ హ్యాండిల్ ఎయిర్‌టెల్ కేర్స్ 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. 'తాత్కాలిక కనెక్టివిటీ సమస్య'గా పేర్కొంది. సమస్యను గంటలోగా పరిష్కారమవుతుందని పేర్కొంది.యూజర్లు తమ మొబైల్స్‌ను రీ స్టార్ట్ చేయాలని కంపెనీ సూచించింది. ఎయిర్ ట్వీట్‌లో 'ఈ అసౌకర్యానికి మమ్మల్ని క్షమించండి. ఈ సమస్య తాత్కాలిక కనెక్టివిటీ అంతరాయం కారణంగా జరుగుతుంది. దాదాపు ఒక గంటలో పరిష్కారమవుతుంది. మీ మొబైల్‌ను ఒకసారి రీస్టార్ట్ చేయండి' అని పేర్కొంది. నెట్‌వర్క్‌లో అంతరాయంపై సోషల్ మీడియా వేదికగా యూజర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈ రోజు బెంగళూరులో ఎయిర్‌టెల్ ఇంటర్‌నెట్ నిలిచిపోయింది. కంపెనీ వినియోగదారులకు ముందుగానే తెలియజేయకూడదా?' అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. మరొక యూజర్ 'గత 6 గంటలుగా ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ సేవలు నిలిచిపోయాయి. కాల్స్ రావడం లేదు. ఇంటర్నెట్ కూడా స్తంభించింది. కస్టమర్ కేర్ నుంచి కూడా స్పందన లేదు. దీనిపై చర్య తీసుకోవాలి' అంటూ డిమాండ్ చేశాడు

# బంగారం భగ.. భగ



బంగారం భగ భగమండుతున్నది. ఇప్పటికే చారిత్రక గరిష్ఠ స్థాయికి దూసుకుపోయిన విలువైన లోహాల ధర మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహానికి డిమాండ్ అధికంగా ఉండటంతోపాటు రూపాయి గింగిరాలు కొట్టడంతో బంగారం మరో రికార్డు స్థాయికి చేరుకున్నది. రికార్డుస్థాయి పలికిన తులం ధర రూ.2,100 పెరిగి రూ.1,03,670కి చేరుకున్న విలువ బంగారం భగ భగమండుతున్నది. ఇప్పటికే చారిత్రక గరిష్ఠ స్థాయికి దూసుకుపోయిన విలువైన లోహాల ధర మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహానికి డిమాండ్ అధికంగా ఉండటంతోపాటు రూపాయి గింగిరాలు కొట్టడంతో బంగారం మరో రికార్డు స్థాయికి చేరుకున్నది. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం పుత్తడి ధర శుక్రవారం ఒకేరోజు రూ.2,100 ఎగబాకి రూ.1,03,670 పలికింది. ఒకేరోజు ఇంతటి భారీ స్థాయిలో పెరిగిన స్థాయిలో ఇది కూడా ఒకటని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర గురువారం రూ.1,01,570గా ఉన్న విషయం తెలిసిందే.వరుసగా నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన పుత్తడి శుక్రవారం రూ.2 వేల పైకి ఎగబాకి చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకున్నదని బులియన్ వర్తకులు వెల్లడించారు. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బం గారం ధర కూడా అంతే స్థాయిలో పెరిగి రూ.1,03,000గా నమోదైంది. ఈ నెల మొదట్లో గోల్డ్ ధర రికార్డు స్థాయిలో రూ. 3,600 పెరిగిన విష యం తెలిసిందే. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 88 మార్క్‌కి చేరుకోవడం పుత్తడికి పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మొత్తంమీద ఈ వారంలో బంగారం ధర రూ.3,300 లేదా 3.29 శాతం ఎగబాకింది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం గోల్డ్ ధర రూ.710 అధికమై రూ.1,03, 310 పలికింది. అలాగే 22 క్యారెట్ ధర రూ.650 ఎగబాకి రూ.94,700గా నమోదైంది.గ్గిన వెండిబంగారం ఒకవైపు పరుగులు పెడుతుంటే వెండి మాత్రం భారీగా తగ్గింది. రికార్డు స్థాయికి చేరుకున్న ధరల కారణంగా పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో వెండి రూ.1,000 తగ్గి రూ.1,19,000కి పరిమితమైంది

# రూపీ ఏ 88.09.. ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ విలువ :



రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం ట్రేడింగ్‌లో తొలిసారి 88 మార్కును దాటేసింది. ఈ క్రమంలోనే డాలర్‌తో పోల్చితే దేశీయ కరెన్సీ వాల్యూ 51 పైసలు పడిపోయి 88.09 వద్దకు చేరింది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 5న నమోదైన కనిష్ఠ స్థాయి (87.88) కనుమరుగైపోయినైట్టైంది. డాలర్‌తో పోల్చితే మరో 51 పైసలు పతనంముంబై, రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం ట్రేడింగ్‌లో తొలిసారి 88 మార్కును దాటేసింది. ఈ క్రమంలోనే డాలర్‌తో పోల్చితే దేశీయ కరెన్సీ వాల్యూ 51 పైసలు పడిపోయి 88.09 వద్దకు చేరింది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 5న నమోదైన కనిష్ఠ స్థాయి (87.88) కనుమరుగైపోయినైట్టైంది. ఇక ఒకానొక దశలోనైతే 88.33 వద్దకు క్షీణించడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి 10న 87.95 స్థాయికి పడిపోగా.. మళ్లీ ఇప్పుడే అంతకంటే ఎక్కువగా దిగజారింది. అయితే ట్రంప్ టారిఫ్‌లు, భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న ఉత్కంఠ, దేశం నుంచి తరలిపోతున్న విదేశీ కరెన్సీ నిధులు.. ఇవన్నీ కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.దిగుమతులు భారంఅసలే ట్రంప్ టారిఫ్‌లతో ఉక్కిరిబిక్కిరవుతున్న భారత్‌ను.. రూపాయి విలువ పతనం మరింతగా కుంగదీస్తున్నది. దిగుమతులు ఇంకా భారం కానున్నాయి మరి. దీంతో ద్రవ్యోల్బణం భయాలు వెంటాడుతున్నాయి. చివరకు దేశ ఆర్థిక వృద్ధిరేటు బలహీనపడేలా పరిస్థితులు వెళ్తున్నాయి.ఫారెక్స్ నిల్వలు డౌన్‌దేశంలోని ఫారెక్స్ నిల్వలు మరింత క్షీణించాయి. ఈ నెల 22తో ముగిసిన వారంలో 4.386 బిలియన్ డాలర్లు పడిపోయాయి. దీంతో 690.72 బిలియన్ డాలర్లకు భారత్‌లో డాలర్ నిల్వలు దిగజారినట్టు ఆర్బీఐ శుక్రవారం తెలిపింది.

# బీఎస్ఎన్ఎల్‌కు కొత్త కస్టమర్లు

ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ కొత్త కస్టమర్లను ఆకట్టుకున్నది. సరాసరిగా ఏడాది తర్వాత తొలిసారిగా ఆగస్టు నెలలో ఈ నెట్‌వర్క్‌ను అత్యధిక మంది ఎంచుకున్నట్టు టెలికాం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది. ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ కొత్త కస్టమర్లను ఆకట్టుకున్నది. సరాసరిగా ఏడాది తర్వాత తొలిసారిగా ఆగస్టు నెలలో ఈ నెట్‌వర్క్‌ను అత్యధిక మంది ఎంచుకున్నట్టు టెలికాం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది. దీంతోపాటు దేశీయ టెలికాం దిగ్గజం జియోతోపాటు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లోకి కొత్తగా చాలా మంది చేరారని తెలిపింది.జూలై చివరినాటికి 122 కోట్లుగా ఉన్న మొత్తం టెలిఫోన్ సబ్‌స్క్రైబర్లు ఆ తర్వాతి నెల చివరినాటికి 122.45 కోట్లకు చేరుకున్నారని తన నెలవారి సమీక్షలో వెల్లడించింది. కొత్తగా ఆగస్టు నెలలో 35.19 లక్షల మంది జతయ్యారు. వీరిలో జియోకు అత్యధికంగా 19 లక్షల మంది చేరగా, బీఎస్ఎన్ఎల్‌కు 13.85 లక్షలు, ఎయిర్‌టెల్ పరిధిలోకి 4.96 లక్షల మంది చేరారు.ప్రైవేట్ టెలికాం ఆఫరేటర్లు టారిఫ్ రేట్లను పెంచుతూ గతేడాది సెప్టెంబర్‌లో నిర్ణయం తీసుకోవడంతో ఆ నెలలో బీఎస్ఎన్ఎల్ సేవలను లక్షలాది మంది ఎంచుకున్నారు. మళ్లీ ఏడాది తర్వాత ఆగస్టు నెలలోనే భారీగా సబ్‌స్క్రైబర్లు చేరడం విశేషం



# బెర్రీ కోకలో పిసీ వీపందం చూడు

ఇక్కడ గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా ఫోజ్ చూశాక ఫ్యాన్స్ ఇలా కామెంట్ చేస్తున్నారు. ప్రియాంక చోప్రా బెర్రీ రెడ్ చీరలో షో స్టాపర్ గా నిలిచింది. అయితే ఈ గెటప్ తో ఎక్కడ మెరిసింది? అని ప్రశ్నిస్తే.. తన సోదరుడు సిద్ధార్థ్ పెళ్లికి అటెండయిన పీసీ ఇలా వేడుక ఆద్యంతం సెంటరాఫ్ ఎట్రాక్షన్ గా నిలిచారు. ఈ వేడుకకు భారీగా సినీసెలబ్రిటీలు అటెండయ్యారు. దేశీ గర్ల్ ప్రియాంక చోప్రా జోనాస్ కి ఈ కస్టమ్ మేడ్ డిజైనర్ డ్రెస్ ని ఎవరు రూపొందించారు? అంటే ది గ్రేట్ మనీష్ మల్హోత్రా అని కూడా చెబుతున్నారు. ఆమె స్టైలిస్ట్ అమీ పటేల్ ఇన్‌స్టాలో - పీసీలీషియస్ బెర్రీలిషియస్ - అని రాసింది. నీష్ డిజైనర్ లుక్ సౌందర్యాన్ని సెలబ్రేట్ చేసుకున్నారు. బోల్డ్ అండ్ బెర్రీలీషియస్ కస్టమ్ మేడ్ చీర అదే రంగులో 3%ణ% ఎంబ్రాయిడరీ బ్లౌజ్‌తో పీసీ ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. ఈ చీర కూడా 3%ణ% ఎంబ్రాయిడరీ టోన్‌ను కలిగి ఉంది. ప్రియాంక తన సోదరుడు సిద్ధార్థ్ చోప్రా వివాహ వేడుకల కోసం ఈ చీరను ప్రత్యేకంగా డిజైన్ చేయించారని సమాచారం. ఆ ఒక్క లుక్కుతో పెళ్లిలో అహూతులను పీసీ కిల్ చేసింది. బెర్రీ చీరలో రియల్ స్టన్నర్ గా మెరిసిపోయింది. ప్రియాంక ధరించిన ఆభరణాలు అంతే ఖరీదైనవి. ఆకర్షణీయమైనవి.. చోకర్ -ముత్యాలు, కెంపులు -వజ్రాలతో అలంకరించిన లేయర్డ్ నెక్లెస్, డైమండ్ బ్రాస్‌లెట్‌తో కూడిన బల్గారి ఆభరణాలతో తన రూపాన్ని మరింత మెరుగుపరిచింది. రీగల్ సెట్ లో ప్రియాంక దేశీ గ్లామ్ లుక్ హీట్ పెంచింది. 2024లో మరో అద్భుతమైన మూవ్ మెంట్ ఇది అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. సెలబ్రిటీ స్టైలిస్ట్ అమీ పటేల్‌కు ప్రియాంక వైబ్‌ని ఎలా సెలబ్రేట్ చేయాలో సూపర్బ్ గా తెలుసు! అని కూడా కితాబిచ్చేస్తున్నారు. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఫ్లోరియన్ హురెల్ రూపొందించిన రెట్రో హై మెస్సీ బన్ హెయిర్ స్టైల్ ప్రియాంక లుక్ కి మరో అదనపు ఆకర్షణ. సిగ్నేచర్ బోల్డ్ లిప్ కలర్‌తో స్టైలిష్ లుక్‌ని వందశాతం ఫుల్ ఫిల్ చేసింది పీసీ. ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫోటోలలో తన ప్రియమైన స్నేహితురాలు తమన్నా దత్ కూడా పాస్టెల్ చీరను ధరించి కనిపించింది. %-%బెర్రీస్ అండ్ క్రీమ్%-% అనే క్యాప్షన్ ని ఈ చీరకు ఇచ్చింది. చాలా సంవత్సరాలుగా ప్రియాంక మనీష్ డిజైన్‌లను ఉపయోగిస్తోంది. అతడు రూపొందించే అద్భుతమైన డిజైనర్ దుస్తుల్లో చీరకు స్థిరమైన స్థానం ఉంది. దోస్తానా చిత్రంలోని -దేశీ గర్ల్ - పాటలో పీసీ ధరించిన ఖరీదైన చీరను మనీష్ రూపొందించాడు. నీలం ఉపాధ్యాయతో నిశ్చితార్థం చేసుకున్న ప్రియాంక సోదరుడు ఏప్రిల్ 2024లో రోకా వేడుకను జరుపుకున్నారు. ఈ వేడుకకు ప్రియాంక, నిక్ జోనాస్ , వారి కుమార్తె మాల్తీ మేరీ చోప్రా జోనాస్ హాజరయ్యారు.





# చూపు తిప్పనివ్వని 'రంగబలి' హీరోయిన్

మోడలింగ్ చేస్తూ 2019 లో ఎంటీవీ సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్ లో నాల్గవ స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించిన ముద్దుగుమ్మ యుక్తి తరేజా. మోడల్ గా చాలా కాలంగా పలు కమర్షియల్స్ లో నటిస్తూ ఉన్న ఈ అమ్మడికి తెలుగు లో నాగ శౌర్య హీరోగా నటించిన రంగబలి సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా కమర్షియల్ గా నిరాశ పరచడంతో యుక్తి తరేజా కి పెద్దగా ఆఫర్లు రావడం లేదు. ఆమె సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ మళ్లీ ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తోంది. హర్యానా సమీపంలోని కైతల్ ప్రాంతంలో 2000 సంవత్సరంలో పర్వీన్ తరేజా, రీటా తరేజాలకు జన్మించిన యుక్తి తరేజా మోడల్ గా దక్కించుకున్న గుర్తింపు కారణంగా ఇమ్రాన్ హష్మి చేసిన లూట్ గయే మ్యూజిక్ ఆల్బం లో కనిపించింది. ఆ పాటలో స్క్రీన్ స్పేస్ తక్కువ ఉండటం వల్ల ఈమె కెరీర్ కి ఆ పాట కూడా పెద్దగా హెల్ప్ అయ్యింది లేదు. అయితే ఆ పాట వల్ల పలు ఆఫర్లు ఈ అమ్మడికి వచ్చాయి. మోడల్ గా మరింగా బిజీ అయ్యిందని ఆమె సన్నిహితులు అంటూ ఉంటారు. తాజాగా సోషల్ మీడియాలో అందమైన ఫోటోను షేర్ చేసింది. వైట్ టాప్ తో బ్లూ డెనిమ్ జీన్స్ షార్ట్ తో కన్నుల విందు చేసే విధంగా యుక్తి తరేజా కవ్విస్తూ ఉంది. ఈ స్థాయి అందం కు టాలీవుడ్ లో తగిన గుర్తింపు రావడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తే మరి కొందరు మాత్రం చూపు తిప్పుకోనివ్వని ఈ అమ్మడి అందంకు ఇప్పుడు కాకున్నా ముందు ముందు అయినా తప్పకుండా మంచి ఆఫర్లు వస్తాయనే అభిప్రాయంను వ్యక్తం చేస్తూ ఫోటోలను లైక్ చేస్తూ తెగ కామెంట్స్ చేస్తూ షేర్ చేస్తున్నారు. గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చిన రంగబలి సినిమాకు పవన్ బసంశెట్టి దర్శకత్వం వహించాడు. సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై నిర్మించాడు. విభిన్నమైన టైటిల్ తో వచ్చిన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి తిరస్కరణ ఎదురైంది. ఈ సినిమా లో నాగ శౌర్య, యుక్తి తరేజాలతో పాటు సత్య, షైన్ టామ్ చాకో, శరత్ కుమార్ మురళి శర్మ ఇంకా ప్రముఖ నటీనటులు నటించారు. కథ విషయంలో నిరాశ పరచినా కూడా కొన్ని పాత్రలు బాగున్నాయనే రివ్యూలు వచ్చాయి.







# లంగావోణిలో జగతి.. నడుముతోనే స్టన్ అయ్యేలా..



తెలుగు టెలివిజన్ రంగం లో ప్రత్యేక గుర్తింపు పొందిన నటీమ ణులలో జ్యోతి రాయ్ ఒకరు. 'జగతి' పాత్రతో ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, తన నటనతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించుకుంది. ఇటీవల, జ్యోతి తన గ్లామర్ ఫోటోల ద్వారా సోషల్ మీడియాలో మరింత క్రేజ్ తెచ్చుకుంది. జ్యోతి తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించి, దర్శకుడు సుకు పూర్వాజ్‌తో వివాహం చేసుకుంది. తన పేరును జ్యోతి పూర్వాజ్‌గా మార్చుకున్న ఆమె, కొత్త పేరుతోనే కాదు, కొత్త లుక్‌తో కూడా ఆకట్టుకుంటోంది. కొన్ని రోజుల క్రితం మినీ డ్రెస్సులో ఆమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ఆమె అందానికి ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. ఇక లేటెస్ట్ గా అమ్మడు నల్లని రంగు లంగా వోణిలో అందంగా దర్శనమిచ్చింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ డ్రెస్సులో కనిపించిన జ్యోతి ఈ లుక్ లో ఇంకా అందంగా ఉందంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇంటర్నెట్‌లో జ్యోతి ఫోటోలను చూసిన అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్ గురించి ప్రశంసలు కురిపిస్తున్నారు. మరింత అందంగా కనిపిస్తున్న ఆమె టాటూలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫ్యాన్స్ ఆమె లుక్‌పై పాజిటివ్ రియాక్షన్లు ఇస్తున్నారు. అభిమానులను ఆకట్టుకుంటూ జ్యోతి తన కెరీర్‌లో కూడా బిజీగా ఉంది. టెలివిజన్‌లో 'గుప్పెడంత మనసు' సీరియల్ ద్వారా పాపులారిటీ పొందిన ఆమె, వెబ్ సిరీస్‌లు, సినిమాల్లోనూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ప్రస్తుతం జ్యోతి తన భర్త సుకు పూర్వాజ్‌తో కలిసి ప్రముఖ చిత్ర దర్శకుడు రూపొందిస్తున్న 'ఏ మాస్టర్ పీస్' చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది.పాటు, తన ఈ చిత్రం విజయవంతమైతే, జ్యోతి కెరీర్‌లో కీలక మలుపు తిరగవచ్చు. గ్లామర్‌తో నటనతో కూడా ప్రేక్షకులను మెప్పించడానికి జ్యోతి కృషి చేస్తోంది. తెలుగులో హీరోయిన్‌గా స్థిరపడాలని లక్ష్యంగా పెట్టుకున్న ఈ నటీమణి, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## సామ్ ఏంటి ఇలా మారిపోయింది? ఏం జరుగుతోంది?

స్టార్ హీరోయిన్ సమంత.. ఈ మధ్య వార్తల్లో బాగా నిలుస్తోంది. మయోసైటిస్ బారిన పడ్డ తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఆమెను మళ్లీ సిల్వర్ స్క్రీన్ పై చూసేందుకు అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అయితే అమ్మడు ఎప్పుడో పూర్తి చేసిన సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ మరికొద్ది రోజుల్లో స్ట్రీమింగ్ కానుంది. తన బ్యానర్ పై ఓ సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. మరిన్ని ప్రాజెక్టుల విషయంలో చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది సమంత. తన ఫ్యాన్స్ కోసం ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసుకుంటోంది. హెల్త్ కు సంబంధించిన పలు విషయాలు పోస్ట్ చేస్తుంటుంది. అదే సమయంలో ఈ మధ్య ఓ స్పెషల్ అప్డేట్ అని చెప్పి.. పికిల్ బాల్ లీగ్ లో చెన్నై ఫ్రాంచైజీని కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. అప్పుడు సామ్.. డెనిమ్ జీన్స్, బ్లాక్ కలర్ పోలో టీ షర్ట్ లో కాస్త ఫిట్ గా కనిపించింది. కానీ ఆమె బాగా సన్నబడిందని నెటిజన్లు కామెంట్స్ పెట్టారు. ఇటీవల ముంబైలో జరిగిన అనామికా ఖన్నా %శ ఎడవీ% కలెక్షన్ లాంచ్ ఈవెంట్ లో బ్లాక్ కలర్ డ్రెస్ లో సమంత తళుక్కుమంది. ఫాబ్రిక్ పెయింట్ డిజైన్ డ్రెస్ అదిరిపోయినా.. సామ్ పిక్స్ చూసి మాత్రం షాకయ్యామని ఫ్యాన్స్ చెబుతున్నారు. పూర్తిగా ఆమె మారిపోయినట్లు కనిపిస్తోందని అంటున్నారు. అదేంటి ఎందుకు అలా అయిపోయిందని కామెంట్స్ పెడుతున్నారు. ఒక్కసారిగా బాగా వెయిట్ తగ్గడం చూస్తుంటే షాకింగ్ గా ఉందని అంటున్నారు. సామ్ ఫేస్ లో అప్పటి గ్లో కనిపించడం లేదని చెబుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతున్నారు. పర్సనల్ రీజన్ వల్ల సన్నబడిందా, లేక మయోసైటిస్ చికిత్సలో భాగంగా స్లిమ్ అయిందా అని అనుమానపడుతున్నారు. మరికొందరు సన్నబడినా.. హెల్దీగా ఉంటే చాలని చెబుతున్నారు. ఏదేమైనా సామ్ కొత్త లుక్ చూసి మాత్రం ఒక్కసారిగా అంతా షాకైనట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సమంత కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇక సామ్ కెరీర్ విషయానికి వస్తే.. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ తో కలిసి చేసిన సిటాడెల్ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో నవంబర్ 7వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన ప్రమోషన్స్ త్వరలో స్టార్ట్ కానున్నాయి. తన బర్త్ డే రోజు అనౌన్స్ చేసిన మా ఇంటి బంగారం మూవీలో లీడ్ రోల్ లో నటిస్తూనే ప్రొడ్యూస్ చేయనుంది సమంత. మరి ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు ఆమె ఎప్పుడు వస్తుందో వేచి చూడాలి.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332